


## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

-రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 02, అక్టోబర్ 2022 16 పేజీలు

# ఎస్టీలకు కేసీఆర్ దసరా కానుక

## గిరిజన రిజర్వేషన్లు ఇక 10శాతం

2 లో..

- విద్య, ఉద్యోగాల్లో తక్షణం అమలు
- శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఉత్తర్వులు జారీ
- 6 నుంచి 10 శాతానికి పెరిగిన ఎస్టీ రిజర్వేషన్లు
- సంబురాల్లో గిరిజనులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు





**రిజర్వేషన్‌ల ప్రకటన పట్ల గిరిజనుల హర్షం**

సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త:

తెలంగాణలో గిరిజనులకు సీఎం కేసీఆర్ గుడ్ న్యూస్ చెప్పారు. గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చడం ద్వారా దసరా కానుక అందించారు. బంజారా భవన్ ప్రారంభోత్సవ సభలో గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతామని గిరిజనులకు సీఎం కేసీఆర్ తీపికబురు చెప్పారు. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజన రిజర్వేషన్లను 6 శాతంనుంచి 10 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కా ర్యదర్శి క్రిష్టినా జెడ్ చాంగ్తూ ఉత్తర్వులు



- మూడుమాసాల్లో టన్నుకి రూ.10వేలకు పైగా తగ్గుదల
- ఫెడరేషన్‌కీ రూ.25 కోట్ల నష్టం
- ఇంపోర్ట్‌డ్యూటీని తీసేసిన కేంద్రం
- రాబోయే రోజుల్లో మరింత సంక్షోభం
- కొత్త తోటలు వేయడానికి వెనకడుగువేస్తున్న రైతాంగం

# పామాయిల్ ధరలు.. భారీ పతనం

2 లో..

ప్రభాతవార్త-అశ్వారావుపేట : మూడు మాసాల క్రితం దాకా ఉవ్వెత్తున్న ఎగిసిపడి ఉత్పత్తిదారులకు సిరులు కురిపించిన ముడిపామాయిల్ ధరలు నేడు కుప్పకూలాయి. ఈఏడాది జూన్ మాసం వరకూ ఏకంగా టన్ను ఎఫ్‌ఎఫ్‌బి కి రూ.23400 లకు పైగా గిట్టుబాటయింది. అనూహ్యమైన ధరలతో రైతాంగం ఉబ్బితబ్బిబ్బయింది. కొత్తగా తోటలు వేయడానికి ఔత్సాహిక రైతులు బారులు తీరారు. ఈ ధరలు ఇంకా పెరిగి రూ.30 వేలు కూడా దాటిపోతుందనే ఆశలు ప్రచారమయ్యాయి. కౌలు కూడా హద్దులు దాటింది. ఆరేడు మాసాల క్రితం దాకా ఎకరానికి గరిష్ఠంగా రూ.70వేలు పలకని పరిస్థితి నుంచి రూ.1.15 లక్షలకి ఎగబాకిందంటే ఎంతగా ప్రభావం చూపిందో ఊహించుకోవచ్చు. ఇలాంటి సానుకూల పరిస్థితులు కొనసాగుతుండగా..,ఈ ఏడాది జూలై మాసం నుంచీ ధరల సంక్షోభం మొదలయింది.




## ఆర్ఓఎఫ్ఆర్ చట్టంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

పాల్వంచ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్




2 లో..

# ఆబ్కారీలో ఇంటి దొంగలు

- ఆబ్కారీ శాఖలో శనిలా మారిన ఉద్యోగి
- పట్టుబడిన వాహనాలను అమ్ముకుంటున్న వైనం
- వేలంపాటకు ముందే బేరసారాలు
- గుట్టుచప్పుడు కాకుండా గోల్‌మాల్
- బట్టబయలైన ఉద్యోగి భాగోతం

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:

“పాత సామాన్లు కొంటాం... అంటూ ఊళ్లల్లో ఇంటింటికీ తిరుగుతూ ఆటోలో మైక్ పెట్టుకొని కొంతమంది వ్యాపారం చేయడం మనం చూస్తూనే ఉన్నాం... వింటున్నాం... కానీ ఆబ్కారి శాఖలో ఉన్న ఉద్యోగి మాత్రం ఈ వ్యాపారుల కంటే తానేమీ తక్కువ కాదన్నట్టు తనదైన స్టైల్‌లో ఆబ్కారి శాఖ దాడుల్లో పట్టుబడిన వాహనాలను దర్జాగా అమ్ముకుంటున్నాడు... వాళ్లకంటే ఒక ఆకు ఎక్కువ చదివినట్టున్నాడేమో మరీ అనిపిస్తుంది ఆ ఉద్యోగి భాగోతం తెలిసిన వారు... ఇంటింటికి తిరిగి వారు

# గిరిజనులకు దసరా కానుక

(మొదటి పేజీ తరువాయి..)

(జీఓనంబర్.33) జారీ చేశారు. రిజర్వేషన్లు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17న ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ, బంజారాల ఆత్మీయ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు చెప్పిన విధంగానే చేసి చూపించారు. చెల్లప్ప కమీషన్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇది తక్షణం అమలులోకి వస్తుందని విద్య, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో గిరిజనులకు ఈ రిజర్వేషన్లు అమలవుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎస్సీలకు 15, ఎస్టీలకు 10, బీసీలకు (ఏగ్రూప్ 7, బీ గ్రూప్ 10, సీ – 1, డీ–7, ఇ–4) 29, ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లు వస్తాయి. తద్వారా రాష్ట్రంలో విద్య, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు 64 శాతానికి చేరాయి. సీఎం కేసీఆర్ శుక్రవారం యాదాద్రి పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. అనంతరం ప్రగతి భవన్‌కు వచ్చిన వెంటనే ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. చివరకు ఆమోదించారు. ఇందుకోసం రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది. రాష్ట్రపతి అనుమతి కోసం కేంద్రానికి పంపింది. అయినా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాలేదని అధికార వర్గాలు వెల్లడించారు. దీంతో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచారు...

గిరిజనుల సమస్యలు, జీవన స్థితిగతులపై అధ్యయనానికి తెలంగాణ సర్కార్ చెల్లప్ప కమిటీని నియమించింది. చెల్లప్ప కమిటీ గిరిజనుల సమస్యలు, పలువురు ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు తీసుకుంది. గిరిజనుల అభివృద్ధి కోసం వారికి విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పెంచడం ఒక్కటే పరిష్కార మార్గం అని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ సిఫార్సు సూచనను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కాగా సీఎం కేసీఆర్ గిరిజనులకు గుడ్‌న్యూస్ చెప్పారు., జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా రిజర్వేషన్ల అంశంపై సంచలన ప్రకటన చేశారు. ఇప్పటి వరకు గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్లు ఉండగా సీఎం ప్రకటనతో గిరిజనులకు మరో 4 శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. వీటితో పాటు త్వరలో8నే గిరిజన బందును కూడా అమలు చేస్తామని ప్రకటించారు. భూమిలేని గిరిజనులకు రూ.10 లక్షలు సాయం చేస్తామని కేసీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ, బంజారాల ఆత్మీయ సభలో సీఎం కేసీఆర్ ఈ ప్రకటన చేశారు.

**– రాష్ట్రంలో తెగల వారీగా ఎస్టీ జనాభా శాతం...**

లంబాడా : 65 శాతం... కోయ : 12 శాతం... గోండు : 9 శాతం.. ఎరుకుల : 5 శాతం... కోలామ్ : 1 శాతం... ఇతర తెగలు : 8 శాతం ఉన్నారు.

**– సీఎం హామీ నేపద్యంలో...**

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17వతేదీన ఎన్టీఆర్ సేనఉటడియంలో జరిగిన తెలంగాణ ఆదివాసీ, బంజారాల ఆత్మీయ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేసేలా వారం రోజుల్లో జీవో విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశిస్తాం.. ప్రధాని నరేంద్ర మోడీ.. మా జీవోను అమలు చేయించి గౌరవం కాపాడుకుంటావా.? లేక దానితో ఉరి వేసుకుంటావా.. ఆలోచించుకో... అని ఈ సభలో సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులకు ఐదారు శాతం ఉన్న రిజర్వేషన్లను తెలంగాణ వచ్చాక 10 శాతానికి పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి ఏడేళ్లు గడిచినా రాష్ట్రపతి ఆమోదం లభించకపోవడాన్ని ఈ సభలో సీఎం కేసీఆర్ తీవ్ర స్థాయిలో తప్పుబట్టారు. రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే ఐదు నిమిషాల్లో జీవోజారీ చేసుకుంటామన్నారు. సీఎం హామీ ఇచ్చి వారం రోజులు గడిచిన నేపద్యంఓ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద రిజర్వేషన్లు పెంచుతూ జీవోజారీ చేసింది. తమిళనాడులో 28 ఏళ్లుగా 69 శాతం రిజర్వేషన్లు అమలవుతుండటాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాతిపదికగా జీవోలో చూపింది. రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడంతో రాష్ట్రంలో అమలుచేస్తున్న మొత్తం రిజర్వేషన్లు 70 శాతానికి పెరిగాయి. అగ్రకుల పేదల (ఈడబ్ల్యూఎస్)కు 10 శాతం రిజర్వేషన్లను అమలులోకి తెస్తూ గతేడాది మార్చి 19న రాష్ట్ర ప్రభుత్వం జీవో 65 జారీ చేయడంతో అప్పట్లో మొత్తం రిజర్వేషన్ల శాతం 66 శాతానికి పెరిగింది. తాజాగా ఎస్టీ కోటాను 6 నుంచి 10 శాతానికి పెంచడంతో 70 శాతానికి చేరింది.

**– రాష్ట్రంలో విద్య, ఉద్యోగ రంగాల్లో అమలు చేస్తున్న రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి...**

| కేటగిరి | కోటా |
|---|---|
| బీసీ–ఏ | 07 |
| బీసీ–బీ | 10 |
| బీసీ–సీ | 01 |
| బీసీ–డీ | 07 |
| బీసీ–ఈ | 04 |
| బీసీమొత్తం | 29 |
| ఎస్సీ | 15 |
| ఎస్టీ | 10 |
| ఈడబ్ల్యూఎస్ | 10 |
| క్రీడలు | 02 |
| వికలాంగులు | 04 |
| మొత్తం | 70 |

**– 6 నుంచి 10 శాతానికి పెరిగిన ఎస్టీ రిజర్వేషన్లు**

తెలంగాణలో గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ ప్రకటించడంతో విద్య, ఉద్యోగ అవకాశాల్లో గిరిజన రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి జీవో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. చల్లప్ప కమీషన్ సిఫార్సుల మేరకు రాష్ట్రంలో గిరిజనుల ప్రత్యేక స్థితిగతులను పరిగణలోకి తీసుకొని వారికి రిజర్వేషన్లను పెంచుతున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. ఇది తక్షణం అమలులోకి వస్తుందని పేర్కొంది. విద్య, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో గిరిజనులకు ఈ రిజర్వేషన్లు అమలవుతాయని స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రంలో విద్య, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు 70 శాతానికి చేరాయి. గిరిజన సంక్షేమశాఖా మంత్రి సత్యవతి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**– సంబురాల్లో టీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు**

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సీఎం కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా వ్యాప్తంగా సంబురాలు అంబరాన్నంటాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ జిల్లా కావడంతో కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సంబురాలు జరిగాయి. సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించారు. గిరిజన సంఘాల నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. సీఎంకేసీఆర్ గిరిజన పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. చెప్పిన విధంగానే చేసి చూపించారని అన్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పాలాభిషేకాలు చేస్తూ తమ అభిమానాలు చాటుకున్నారు. ఇక గిరిజనులకు కూడా సముచిత స్థానం దక్కిందని, విద్య, ఉద్యోగ రంగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పామాయిల్ ధరల భారీ పతనం

జూలై–ఆగష్టు–సెప్టెంబర్ ఈ మూడు మాసాల్లో ప్రతీ నెలా రూ.3000 లకు తగ్గకుండా ధరల పతనం కొనసాగింది. చివరికి ప్రస్తుత అక్టోబర్ మాసానికి రూ.రూ.12వేల995 దగ్గర స్థిరపడింది. అంటే గడచిన మూడు మాసాల్లో టన్ను ముడి సరుకుకి రూ.10వేలకు పైగా పడిపోయిందన్నమాట. దీంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. వచ్చే ఏడాది మార్చి నెలవరకూ ఈ డౌన్‌ఫాల్ ఇంకా కొనసాగు తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. టన్ను ధర కేవలం రూ.10వేలకు చేరినా ఆశ్చర్యపోవక్కర్లేదంటున్నారు. 2008–2009 సంవత్సరాల నాటి ప్రతికూల పరిస్థితులను మళ్లీ చూడాల్సిరావచ్చనే వార్తలు కూడా వస్తున్నాయి. మలేషియా–ఇండోనేషియా దేశాలనుంచి మనదేశీయ అవసరాలకు తగినంత క్రూడ్ పామాయిల్ దిగుమతి అవుతుండటం, 45శాతం అమలులో ఉన్న ఇంపోర్ట్‌డ్యూటీ తీసేసి దాన్ని సున్న చేయడం తోనే ఈరోజున పామాయిల్ రైతాంగం విలవిల్లాడుతున్నది. గడచిన మూడేళ్ళ లో కోవిడ్ కారణంగా ఆ దేశాల్లోకూడా అక్కడి నుంచి ఎగుమతి చేయడానికి వీలులేకపోవడం, ఇప్పుడు పరిస్థితులన్నీ చక్కబడిన క్రమంలో పామాయిల్ ఉత్పత్తులు అక్కడ గణనీయంగా పెరిగి, మనదేశానికి పంపుతున్నారు. విదేశీ దిగు మతులు లేనన్నాళ్ళూ మన దేశీయ పామాయిల్ రంగం ఆరోగ్యంగా ఉన్నది. టన్నుకి రూ.23 వేలకు పైగా ధరలు అందుకే దక్కాయి. ఇప్పుడా పరిస్థితి లేదంటు న్నారు. కావల్సినంత పామాయిల్ విదేశాలనుంచి వస్తున్నది. ఈ దిగుమతులను మన కేంద్ర ప్రభుత్వాలు కూడా ప్రోత్సహిస్తున్నాయి. ఎందుకంటే ఇక ఎలక్షన్ సంవత్సరాలే. అందువల్ల వినియోగదారులకు వంటనూనెల ధరలు తగ్గించాలి. ఇంపోర్ట్స్ ద్వారానే ఇది సాధ్యం. పాలకులకు రైతుల కష్టాలు ఇప్పుడు అవసరం లేదు. మహా ఉంటే ఈకుటుంబాలెన్నుంటాయి కనుక. ప్రజలందరి వంటనూనెల అవసరాలు ఎలక్షనీయర్లో ముఖ్యం. ఈకారణం గానే దేశీయ పామాయిల్ రంగానికి కోలుకోలేని దెబ్బ పడింది..,ఇంకా పడబోతు న్నది. చరిత్రని ఒక్కసారి తిరగేసి చూసు కుంటే..,2009 సంవత్సరంలో కూడా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఆనాడు 85శాతం ఉండే ఇంపోర్ట్ డ్యూటీని దశలవారీగా 45 శాతం, తరువాత 40 శాతం, చివరికి దాన్ని సు న్న చేశా రు. దీంతో ఆరోజుల్లో రూ.6500 ఉన్న టన్ను ముడిపామాయిల్ ధర ఒక్క సారిగా రూ.3400కి పతనమైపోయింది. ఈ పర్య వసా నం అప్పట్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. 3ఏళ్ళ వయసున్న పామాయిల్ తోటలను కూడా చాలా మంది రైతులు నరికిపారేశారు. జెసిబి లకు అసలు ఖాళీ ఉండేది కాదు. అప్పటికి నాటినటువంటి తోటల్లో 30శాతం కూకటివేళ్ళతో కబళించారు.

**పామాయిల్ సాగుపై పెరిగిన విరక్తి :**

ధరలు ఇలా పడిపోతుండటంతో గడచిన నెల రోజులుగా పామాయిల్ సాగుపట్ల కొత్త రైతులు విరక్తికనపరుస్తున్నారు. అనేక మండలాల్లో ఈ పరిస్థితులు కనిపించాయి. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వారు కొంతకాలంగా ప్రచారం చేస్తున్న కొత్త ఏరియా విస్తరణ ఒకే దెబ్బకు మూలనపడే దుస్థితి దాపురించింది. ఎవ్వరూ ముందుకు రారింక. వ్యతిరేక ప్రచారం జరిగిపోతున్నది. ఈ సాగు శుద్ధ దండగనే స్థితికి వచ్చింది. ఎకరం కవులు రూ.1.15లక్షల దాకా చేరిన స్థితినుంచి ఈరోజున.., ఆధరల్లో ఒప్పందాలు కుదుర్చుకుని అడ్వాన్సులు చెల్లించిన వారి బాధలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. నిండా మూనిగారు. అప్పులుతెచ్చి వ్యాపారాలు చేద్దామనుకున్న వారంతా ఈ నష్టాన్ని ఎలా భర్తీచేసుకోవాలో తెలియక గుడ్లుతేలేశారు. అంత దాకా ఎందుకు..,ఆయిల్‌ఫెడరేషనే ధరల పతనంతో పోయిన నెల్లో రూ.25కోట్ల దాకా నష్టపోయినట్లు తెలుస్తున్నది. ఎవరికి చెప్పుకోవాలో వాళ్ళకే దిక్కుతోచట్లేదు. ఇక సామాన్య రైతుని పలుకరించేదెవరు. ఇదంతా అంతర్జాతీయ లావాదేవీల అర్ధంకాని జిమ్మి క్కులు. ఓ ప్రముఖ రైతు ఈ పర్యవసానా లపై విశ్లేషిస్తూ.., ఎవరూ ఊహించని గిట్టుబాటు ధరలు దక్కడంతో ఇదే స్వర్గమనుకున్న వారం దరికీ..,ఈ సమయం "హానిమూన్" లాంటిదని, ఇంకిప్పుడు ఈ సరదాలు ఉడిగి వాస్తవ జీవితంలో వచ్చే ఒడిదుకులకు మనిషి ఎలాఐతే అలవాటు పడతాడో, సరిగ్గా అదేవిధంగా పామాయిల్ రైతుకూడా తనను తాను సంభాళించుకుంటూ ముందుకు పోవాల్సిదేనని చక్కని ఉపమానం చెప్పారు. మొన్నటి స్వర్ణయుగం కేవలం పామాయిల్ రంగంలో ఒక "పాలపొంగు" మాత్రమేనంటూ వ్యాఖ్యానిం చారు. ముందు ముందు సగటు పామాయిల్ రైతు ఇంకెన్ని సమస్యలు ఎదుర్కోవాలో ఏమో.

# ఆబ్కారీలో ఇంటి దొంగలు

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపారం చేసుకుంటుంటే... తనకు వచ్చే జీతం సరిపోకనో... లేక విలాసవంతమైన జీవితం గడపాలని ఆశపడ్డాడో కానీ అధికారులకు ఎవరికి తెలియకుండానే ఉన్న సామాన్లన్నింటినీ అమ్ముకుంటున్నాడు... ' ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు' అంటారు కదా... అది ముమ్మాటికి నిజం అని నిరూపిస్తున్నాడు... ఇక పూర్తి వివరాలు తెలుసుకుందామా మరీ..!!

ఆప్కారీ శాఖలో ఉద్యోగం చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్న ఘనుడు పాల్వంచలోని ఆప్కారీ శాఖలో పనిచేస్తున్నాడు. పాత వాహనాలకు వేలంపాటకు సంబంధించిన పట్టుబడిన వాహనాల్లోనూ ... సీజ్ చేసిన వెహికిల్స్ పాత ఇనుప సామాన్లకు వేలంపాటకు ఈ ఉద్యోగి సుమారు 30 మంది నుంచి రూ.50 లక్షలకు పైగా డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి బెట్టింగులు జూదం లాంటి ఆన్‌లైన్ గేమ్‌లను ఆడుతూ డబ్బులు పోగొట్టుకున్నారు. ఈ ఉద్యోగి అశ్వారావుపేట, భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి అమాయకమైన ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బు కూడపెట్టారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– ఆప్కారి శాఖలో శనిలా మారిన ఉద్యోగి**

అసలు ఏ శాఖలో లేనంతగా ఆబ్కారి శాఖలో కిందిస్థాయి ఉద్యోగి దర్జాగా ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాడంటే ఆ ఉద్యోగి ఎంత జాదూనో అర్ధమవుతోంది.. ఉన్నతాధికారులు ఉన్నా... వారి కళ్లెదుటే వారికి తెలియకుండానే ఆప్కారీ శాఖలో దాడుల్లో పట్టుబడిన వాహనాలను అమ్ముకుంటున్నా అధికారులు మాత్రం గుర్తించడం లేదు. రామేశ్వరం పోయినా శనేశ్వరం వదల్లేదు అన్నట్లు... ఎక్కడికి బదిలీ అయినా... అసలు జిల్లాలో ఏ స్టేషన్‌లో వాహనాలు వేలం పాటు జరగాలన్నా ముందుగా ఈ ఉద్యోగి బేరసారాలు చేసుకొని ఆ తరువాత వాహనాలు పాటదారులకు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అసలు సదరు ఉద్యోగి దోచుకున్న డబ్బులన్నీ ఆబ్కారి శాఖకు దక్కాలి... కానీ అన్ని తన జేబులోకి వెళ్తున్నాయి.

**– బట్టబయలైన ఉద్యోగి భాగోతం...**

ఈ వాహనాలు మంచి కండీషన్‌లో ఉన్నాయి... మీరు నాకు తెలిసిన వాళ్లు కాబట్టి బయటి మార్కెట్ రేటు బాగా ఉంటది... నేను అందులో ఉద్యోగినే కాబట్టి నేను మా ఆఫీసర్లతో మాట్లాడి మీకు ఇప్పించేలా చూస్తాను... అందుకే ముందుగా కట్టండి నాకు అమౌంట్... అని సదరు ఉద్యోగి బేరసారాలు చేసుకుంటున్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం రోజున భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట, కొణిజర్ల, కల్లూరు పలు ప్రాంతాలకు చెందిన కొంతమంది బాధితులు ఆబ్కారి కానిస్టేబుల్ కనిపించకుండా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకొని పాల్వంచ ఆప్కారి స్టేషన్‌కు తీసుకొచ్చారు. అధికారి మాత్రం అతను ఆబ్సెంట్‌లో ఉన్నాడని... ఏదైనా ఉంటే బయట మాట్లాడుకోండని చెప్తున్నారు. ఇదిలా ఉండగా పాల్వంచ ఆబ్కారి ఉద్యోగి తన సోదరుడు ఖమ్మం జిల్లా ఉన్నత అధికారిగా ఉద్యోగం చేస్తున్నాడు. సోదరుడు వచ్చి అధికార పార్టీ నాయకుడిని కలువగా ఈ డబ్బు వ్యవహారాన్ని గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది.

**– ఈ విషయంపై ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా...**

వెహికిల్స్ ఎక్కడా అమ్మలేదు.. వేలంపాట ద్వారానే వెళ్తున్నాయి. సదరు ఉద్యోగి లీవ్‌లో ఉన్నాడు. ఈ విషయం మాత్రం మా దృష్టికి వచ్చింది. విచారణ చేపట్టాం. నెల రోజుల నుంచి సెలవు పెట్టాడు. బాధితులు ఈ విషయంపై చీటింగ్ కేసు పెడితే ఎలాంటి యాక్షన్ తీసుకోవడానికైనా వీలుంటుంది. స్టేషన్‌లో జరిగితే మాకు తెలుస్తుంది... కానీ ఇది బయటెక్కడో జరిగింది. ఇచ్చిన వాళ్లు కూడా బయటే ఇచ్చి ఉంటారు... ఇప్పుడే తెలిసింది. ఈ విషయంపై అన్ని సాక్షాధారాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

# ప్రజలకు అందుబాటులో డయల్ 100

## యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి: ఏసిపి



వైరా,అక్టోబర్01,ప్రభాతవార్త:

వైరా ఇందిరమ్మ కాలనీలో సిపి ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ఏసిపి రెహమాన్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో డయల్ 100 ఉందని, సమస్యలను 100కు చేసి చెబితే పోలీసులు వెంటనే స్పందిస్తారని అన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రోడ్లపై తాగి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకొని చట్టపరంగా కేసులు నమోదఉ చేయడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సమాచారం అందించాలన్నారు. బడిఈడు పిల్లలను పనికి పంపించవద్దని, అలాంటి వారు ఎవరైనఆ ఉంటే వారి వివరాలు అందించాలని, వారికి విద్యను అందించేందుకు ప్రోత్స హిస్తామని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండేందుకఉ చూడాలన్నారు. ఆడపిల్లలు విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. లోన్ యాప్ దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు సురేష్, మురళి, ఎస్సైలు వీరప్రసాద్, సురేష్, యాయాతి రాజు, పొదిలి వెంకన్న, మేడా ప్రసాద్, నరేష్, కవిత, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## తల్లాడ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 1

తల్లాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-08 మధ్యగల 8నుండి 10వ తరగతివరకు చదివిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంఇవో దామోదరప్రసాద్,, ఆనాటి ప్రధానోపాధ్యాయులు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు. వారు తొలుత సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎంఇఓ మాట్లాడుతూ స్నేహం విలువ, భవిష్యత్ కార్యక్రమాల గురించి తెలియజేసారు. స్నేహితుల మధ్య ఎలాంటి కల్మషం ఉండరాదని, చేసే పని చిన్నదైనా నాణ్యతతో కూడుకున న్ నైపుణ్యతను సాధించాలని సూచించారు. సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించి, పదిమందికి మార్గదర్శకంగా జీవించాలన్నారు. అనంతరం తమకు విద్యాబుద్దులు చెప్పిన గురువులను శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు రామారావు, కృష్ణారెడ్డి, రమణ,కాళేశ్వరరావు, నారాయణరావు, అక్బర్, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, రాజకుమారి, చంద్రకళ, పూర్వవిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాట ప్రకారం గిరిజన రిజర్వేషన్ పెంపు : ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :

గిరిజన రిజర్వేషన్ 10 శాతం పెంపు విషయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇచ్చిన మాట నిలుపుకోవడం జరిగిందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. శనివారం ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన రిజర్వేషన్ పెంచడాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన పక్షపాతి ముఖ్యమంత్రి అని అన్నారు. సబ్బండ వర్ణాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యమన్నారు. కేసీఆర్ షెడ్యూల్ తెగల రిజర్వేషన్ ఆరు నుంచి 10 కి పెంచుతూ జీవో 33ను జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్ పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు అని కొనియాడారు. రాష్ట్రంలోని గిరిజనుల ప్రత్యేక స్థితిగతులను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్ల పెంపు ప్రత్యేక స్థితిగతులను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్ల పెంపు ప్రక్రియ జరిగిందని, రిజర్వేషన్ల పెంపు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన తండాల్లో సంబురాలు మొదలయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు పులిగండ్ల మాధవరావు, నాయకులు సునేష్‌నాయక్, తులసిరామ్, సీతారామ్‌నాయక్, రవినాయక్, రామనాథం, కృష్ణ, దరియాసింగ్, దర్మానాయక్, జగదీష్, బావుసింగ్, హనుమాలు పాల్గొన్నారు.

## బతుకమ్మలతో బాపూజికి నివాళులు

తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 1

తల్లాడలోని కెఎస్ఎం జూనియర్ కళాశాల ఆద్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు, బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ముందుగా గాంధీ, కెఎస్ఎం విద్యాసంస్తల వ్యవస్తాపకులు స్వర్గీయ కోటగిరి రంగారావు విగ్రహాలకు ఎంఇఓ దామోదరప్రసాద్ , దారా విష్ణుమోహనరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వంద అడుగుల తెలంగాణ రేఖాచిత్రం ఆకృతిలో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బాలికలు పాటలు పాడుతూ కోలాట నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిసి పులబాల వెంకటేశ్వరరావు, దుగ్గిదేవర అజయ్‌కుమార్, కెఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, హైమప్రసాద్, దాసరి కృష్ణారావు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## బతుకమ్మలతో కళకళలాడిన కామేపల్లి

కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

బతుకమ్మలతో కామేపల్లి శనివారం కళకళలాడింది.మండల కేంద్రంలో ఇందిరా గాంధీ సెంటర్‌లో మహిళలు బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలతో సాంప్రదాయబద్ధంగా నృత్యాలు చేశారు.ప్రకృతి పూలతో బతుకమ్మలను తయారుచేసి మహిళలు ఐక్యంగా సంబురాలను నిర్వహించారు.ఆనందాన్ని పంచుకున్నారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నాంది పలుకుతుందన్నారు.అంబరాన్ని అంటే విధంగా నిర్వహించిన సంబురాలను తిలకించేందుకు గ్రామస్తులు,యువతీ యువకులతో పాటు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## సెర్ఫ్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందులోని సెర్ఫ్, ఐకేపీ ఉద్యోగులు, వీఏవోలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఇల్లెందులోని సెర్ఫ్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మలు పేర్చిన తదనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో అప్పారావు, వైస్‌ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు నాగమణి, కోఆప్షన్ ఘాజి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి బతుకమ్మ సంబురాలు ప్రారంభించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం దుర్గారావు, కోశాధికారి సౌజన్య, ఐకేపీ ఉద్యోగులు నాగేంద్ర, స్వర్ణలత, అకౌంటెంట్ నందకుమారి, రాంబాబు, సంపత్, రామ్మూర్తి, లాలయ్య, కొమ్మాలు, పాపారావు, నవ్య, సుల్తానా, ప్రమీల, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాధిత కుటుంబానికి జీవన్‌లాల్ పరామర్శ



కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 1

సింగరేణి మండలానికి చెందిన ఓ పత్రికా విలేకరి అనంతారపు వెంకటాచారి అల్లుడు దాసోజు రమేష్ దశదినకర్మకు వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ తనయుడు, ఇన్‌కం టాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ కార ్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మండల తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ దారావత్ మ ంగీలాల్.సొసైటీ డైరక్టర్ అడ్డగోడ అయిలయ్య, ఎంపిటిసి పెదబోయిన ఉమాశంకర్, సర్పంచ్‌లు బానోతు కుమార్, బెజ్జా రాము, బత్తుల శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, కాపా సుదాకర్, వాంకుడోతు నరేష్, బానోతు కోటి, భూక్యా రాంకిషోర్‌నాయక్, బానోతు వీరన్న (చక్రం) పాల్గొన్నారు.

## కిరాణం షాపులో చోరీ



కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 1

కారేపల్లి సినిమా హాల్ సెంటర్ వద్ద కిరాణం దుకాణంలో శు క్రవారం రాత్రి జరిగిన దొంగతనంలో కొంతనగదు ఎత్తుకెళ్లినట్లుగా తెలిసింది. సింగరేణి మండలం భల్లూ నగర్ తండాకు చెందిన గుగులోతు చంద్రు అనే వ్యక్తి కిరాణం షాపు నడుపుతున్నాడు. శుక్రవారం రాత్రి 8.30 గంటలకు దుకాణం బంద్ చేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం దుకాణానికి రాగా తలుపు పైకి లేచి ఉండటం చూసి దొంగతనం జరిగినట్లు గమనించారు. సుమారు రూ. 16వేల నగదును ఎత్తుకెళ్లినట్లుగా చెప్పారు.

## పంచాయతీ నిధులపై సమాచారం కోరిన బిజెపి



తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 1

బారతీయ జనతాపార్టీ తెలంగాణ అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు జాతీయ కార్యవర్గసభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మండలాలు, పంచాయతీలు, వ్యవసాయశాఖకు వచ్చిన నిదులపై సమాచారాన్ని కోరుతూ మండలంలోని ఆయా శాఖల కార్యాలయాలకు ఆ పార్టీ నేతలు దరఖాస్తు చేసారు ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు,సత్తుపల్లి నియోజకవర్గ కనీ ్వనర్ భాస్కర్ని వీరంరాజు ఆధ్వర్యంలో సమాచారం కోసం శనివారం దరఖాస్తు చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు గాదె కృష్ణారావు, యద్దనపూడి శ్రీనివాస్, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు వాడపల్లి నాగేశ్వరరావు, ఎల్లంకి భాస్కర్ పాల్గొన్నారు.




## కామాక్షిఅలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

సారపాక, ప్రభాతవార్త :



సాకేతపురం వర్తకసంఘం వారి ఆధ్వర్యంలో శ్రీసప్తాదశ 17వ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారిని కామాక్షిదేవీ అలంకరణ చేసి వివిధ రకాల పుష్పాలతో పుష్పార్చన చేశారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, సాకేతపురం వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వీరాంజనేయులు, కమల్‌సాహూ, గోపికిషోర్, డీ.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం విద్యుత్ శాఖ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన మైథిలి

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం విద్యుత్ శాఖ ఏఈగా జీ.మైథిలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఖమ్మం ఎస్‌పీఎంలో సబ్‌బిగినీర్‌గా పనిచేసి పదోన్నతిలో భద్రాచలం ఏఈగా వచ్చారు. అలాగే బూర్గంపహాడ్ విద్యుత్ ఏఈగా జీ.అనూష బాధ్యతలు స్వీకరించారు. ఈమె మధిర రూరల్‌లో సబ్‌బెన్‌గినీర్‌గా పనిచేసి ప్రమోషన్‌లో బూర్గంపహాడ్ ఏఈగా చేరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా సహాయ మలేరియా అధికారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీ గ్రామాలలో ఉన్న ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా సహాయ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని సుబ్బారావు పేట గ్రామంలో రెండవ విడత పెరుగుతున్న దోమల పిచ్చికారి కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. స్థానిక సర్పంచ్ వర్సా చిన్నారావు, దోమల పిచికారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొంది వెంకటేశ్వర్లు ప్రజలతో మాట్లాడుతూ .. దోమలు వ్యాప్తి చెందకుండా వైద్యఆరోగ్యశాఖచే పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి ఒక్కరు ఇళ్ళల్లో ఆరుబయట దోమలమందును పిచికారి చేయించుకోవాలని వైద్యఆరోగ్య సిబ్బందికి సహకరించాలని ఆయన తెలిపారు. మలేరియా, డెంగ్యూ, తదితర జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని ఆరోగ్య శాఖ ఇచ్చిన దోమ తెరలను ప్రజలు వాడుకోవాలని, వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా కో.ఆర్డినేటర్ పీ.కృష్ణయ్య, హెల్త్‌సూపర్‌వైజర్ జీ.వెంకటేశ్వర్లు, హెల్త్‌అసిస్టెంట్ టి.బాబురావు, ఆశావర్కర్‌లు లలిత, విజయలక్ష్మీ, మేరీ, ఎం.సరోజిని, జే.సరోజిని, తదితరులు పాల్గొన్నారు.



# షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతన జీవోలు విడుదల చేయాలి

### -సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

రాష్ట్రంలో 76 రకాల షెడ్యూల్డ్ పరిశ్రమలలో కనీసవేతనాల జీవోలను సవరించి కొత్త జీవోలను విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం భద్రాచలంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు యం.వి.అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బి.మధు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలు యాజమాన్యం అడుగులకు మడుగులొత్తుతుందని విమర్శించారు. యాజమాన్యాల లాభాల కోసం కార్మికులకు చట్టబద్ధంగా రావాల్సిన వేతనాల జీవోలు ఇవ్వకుండా ప్రభుత్వం శ్రమదోపిడికి పాల్పడుతుందని విమర్శించారు. పెరుగుతున్న




ధరలను ప్రభుత్వాలు అదుపుచేయటంలో విఫలం చెందుతున్నాయని అన్నారు. కనీస వేతనాల జీవోలు ఇవ్వటం వలన ప్రభుత్వానికి ఏ విధంగాను ఆర్థికభారం వుండదని అయనప్పటికి ప్రభుత్వం కనీసవేతనాల జీవోలను ఇవ్వటంలేదని అన్నారు. ఇచ్చిన జీవోలను కూడా గెజిట్ చేయకపోవటం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కొత్త జీవోలు ఇవ్వకపోవటం వలన రాష్ట్ర వ్యాప్తంగా రూ.వేలకోట్లు వేతనాలు నష్టపోయారని గుర్తు చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీసవేతనాలు 26 వేలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, మద్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం పెంచి 2000 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1,2 తేదిలలో సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ జి.పద్మ, కె.బ్రహ్మాచారి, ఈసం వెంకటమ్మ, గద్దల శ్రీను, యర్రగాని కృష్ణయ్య, యర్రశెట్టి వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

### -శ్రీఆత్మారామచంద్రస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీ ఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రులలోని 6వ రోజు శనివారం అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవీగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం వలన భక్తులందరికి ఐశ్వర్యప్రాప్తి, విజయాలు లభిస్తాయని ఆలయ పురోహితుడు కొంపెల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. కనకదుర్గమ్మ అమ్మవారు శ్రీమహాలక్ష్మి అమ్మవారిగా దర్శనమివ్వడం జగన్మాత స్వరూపంలో దుష్టరాక్షస సంహారాన్ని చేయడం



ఒక అద్భుతఘట్టం పేర్కొనవచ్చునని, ఆలయ పండితులు భక్తులకు తెలిపారు. మూడు శక్తుల్లో ఒకటైన శ్రీమహాలక్ష్మి అమితమైన పరాక్రమాన్ని చూపించి రాక్షసులను సంహరించిందని, లోక స్థితి కారిణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ,విద్య, సౌభాగ్య, సంతాన గజలక్ష్మిగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మి సమిష్టిరూపమైన అమృత స్వరూపిణిగా శ్రీదుర్గమ్మకు పేరు ప్రతిష్టలు ఉన్నాయని పండితులు భక్తులకు వివరించారు. మహాలక్ష్మిలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం మహాభాగ్యంగా ఉందని, రెండు కళ్ళు చాలవని, భక్తులు మన మనోభావాలను వెలుబుచ్చారు. దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని నిర్వహకులు తెలిపారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :

స్థానిక టిఆర్ఎస్ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తూ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసీ గిరిజనుల పక్షాన ఉంటూ ఆ వర్గాలకు కావలసిన అవసరాలను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా రిజేర్వేషన్లను 6% నుండి 10%కి పెంచుతూ జీవో ఇచ్చి నందుకు వారికి భద్రాచలం నియోజకవర్గం ఆదివాసీ గిరిజనుల పక్షాన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, ఎండి నవాబ్, అధికార ప్రతినిధి బల్ల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ బంబోతుల రాజీవ్, సీనియర్



నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, గ్రంధాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, మండల గిరిజన సంఘ ప్రెసిడెంట్ అంబటికర కృష్ణ, మాజీ ఎంపీపీ ఉయక శాంతమ్మ, మాజీ ఎంపీటీసీ మానే కమల, మహిళా మండల అధ్యక్షులు జాస్తి గంగా భాదతి, ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మాదారి, మహిళా నాయకులు సాయి, సత్యవేణి, లక్ష్మి, అనురాధ, సీత, యూత్ అధ్యక్షులు ఫయాజ్, టిఆర్ఎస్‌వి డివిజన్ అధ్యక్షులు ఎండి బషీర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీవోడబ్ల్యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి కెచ్చెల కల్పన మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలంలోని సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంద కార్యాలయంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ .. రాష్ట్ర మహాసభలు నారాయణపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 8,9 తేదీలలో జరుగుతాయని, ఇందులో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై చర్చిండం, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం చేపట్టనున్నట్లు తెలియజేశారు.

## శ్రీమహాలక్ష్మీ అమ్మవారి మండపం వద్ద మహాఅన్నదానం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం దక్షిణం వైపు గల బ్రాహ్మణవీధిలో శ్రీదేవీశరన్న వరాత్రి మహోత్స వాలను పురస్కరించుని శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేశారు. శనివారం మండపం వద్ద మహాఅన్నదానాన్ని ఏర్పాటు చేశారు. సుమారు అన్నదాన కార్యక్రమంలో సుమారు 3వేల మంది భక్తులు, భవానీ మాలదారులు, యాత్రికులు అన్నప్రసాదం స్వీకరించారని నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కాగా శనివారం శ్రీమహాలక్ష్మీ అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయలక్ష్మి అలంకార తంతును మురళీకృష్ణమాచార్యులు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులుగా మణి, అశోక్, భార్గవ్, అనిల్, అరుణ్, సత్తి, హరీష్, రామకృష్ణ,సాయి,లక్ష్మణ్‌లు వ్యవహరించారు.



## బట్టా విజయ్‌గాంధీను సన్మానించిన మాజీ సర్పంచ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ మండల ఇరవెండి పంచాయతీ మాజీ సర్పంచ్ సరియం లక్ష్మి ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు బట్టా విజయ్‌గాంధీకి కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సరియం లక్ష్మి మాట్లాడుతూ .. బట్టా విజయ్‌గాంధీపై ఎంతో నమ్మకంతో టీపీసీసీ సభ్యులుగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తూ పార్టీ ఆదేశాలనుసారం చేసుకుంటూ ముందుకు వెళ్తూ కార్యక్రమాలకు భరోసా కల్పించాలని కొనియాడారు. ఈ సందర్భంగా ఇరవెండి పంచాయతీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ: సండ్ర





*కల్లూరు,అక్టోబర్ 01, ప్రభాతవార్త*

మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మహాబతుకమ్మ వేడుకలు శనివారం కల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంస్కృతి వికాసం ఆవిష్కరించేది బతుకమ్మ అని అన్నారు. కొత్త బస్టాండ్‌లోని బతుకమ్మల చుట్టూ ఆటపాట ఆడి మహిళలతో పాటు పురుషులు సమానంగా ఎదగాలనే ఉద్దేశం ఉండాలని, మహిళలు ఆత్మగౌరవంతో స్వేచ్ఛ జీవితాన్ని జీవించే ఆలోచన మహిళల్లో పూర్తిగా ఉండాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. మార్కెట్ ఆవరణ నుంచి కొత్త బస్టాండ్ వరకు బతుకమ్మలతో ఊరేగింపుతో ఆటపాటలతో ర్యాలీగా రాష్ట్రీయ రహదారిపై వెళ్ళి ఉత్సవాలను చేశారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, ఐసిడిఎస్, ఐకెపి పంచాయితీ రాజ్, గ్రామపంచాయితీ సర్పంచ్‌లు, పలుశాఖల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, లక్కినేని నీరజ రఘు, పాలెపు రామారావు, గోబోలు లక్ష్మణ్‌రావు, ఏపీఓ రామారావు, సిటిపిఓ ఝాన్సీ ,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోషికి తమ్మినేని నివాళి



*బోనకల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*

మండలంలో రావినూతల గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై విక్రమ్ తండ్రి కొంత కాలంగా క్యాన్సర్‌తో యనమదల జోషి ఖమ్మం ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఆయన మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే హుటా హుటిన రావినూతల గ్రామానికి చేరుకుని సీపీఎం రాష్ట్ర పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం జ్యోతిభౌతికాయానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... జోషి సీపీఎం పార్టీ సానుభూతి పరులుగా పనిచేస్తూ పార్టీకి అండగా నిలిచారు. ప్రారంభం నుంచి యనమదల కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగుతున్నారు. జోషి తల్లి యనమదల కమలమ్మ బోనకల్లు మండలం మొదటి మహిళా సంఘం (ఐద్వా) అధ్యక్షురాలుగా యనమదల కమలమ్మ పనిచేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న జోషి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. గత నెల రోజులుగా ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. పెద్దకుమారుడు హైదరాబాద్‌లో ఆర్కిటెక్ట్‌గా, రెండవ కుమారుడు సీపీఎం పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా ఉంటూ, ప్రస్తుతం జిల్లా పార్టీ కార్యదర్శివరనగ సభ్యులు, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కెవీపీఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సీపీఎం పార్టీ సానుభూతిపరులు గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, ఉప సర్పంచ్ బోయినపల్లి కొండ, యుటీఎఫ్ నాయకులు గూగుల్ రామకృష్ణ, గుగులోత్ నరేష్, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శి తదితరులు పాల్గొని వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.

# రోడ్డు పక్కనే చెత్తా చెదారం దుర్వాసనతో కూడిన డంపింగ్ యార్డ్

*- డంపింగ్ యార్డ్ కలెక్టర్‌కు కనిపించకుండా పంచాయతీ సిబ్బంది పాట్లు*





*కల్లూరు,అక్టోబర్ 01, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ పంచాయితీలో మధిర రోడ్డులో డంపింగ్ యార్డ్ చెత్తాచెదారంతో కూడి దుర్వాసన వెదజల్లుతూ పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. కల్లూరు మండలం పోచారం గ్రామానికి స్కూల్ ప్రారంభం చేయడానికి జిల్లా కలెక్టర్ రావడంతో రోడ్డు పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ కలెక్టర్‌కు కనిపించకుండా పంచాయితీ సిబ్బంది పచ్చటి పరదా ఒకటి కట్టి కలెక్టర్‌కు ఆ డంపింగ్ యార్డ్ కనిపించకుండా చేశారు. కలెక్టర్ ప్రోగ్రాం అయిన వెంటనే ఆ పరదాలు తొలగించి చేతులు దులుపుకున్నారు పంచాయితీ సిబ్బంది. రోడ్డు ప్రక్కన ప్రయాణిస్తున్న ప్రయాణీకులు దుర్వాసన తట్టుకోలేక పోతున్నామని, ఇప్పటికైనా పంచాయితీ వారు పట్టించుకొని డంపింగ్ యార్డ్ దగ్గర ఉన్న చెత్త ఎప్పటికప్పుడు నిర్వీర్యం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మున్సిపాలిటీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



*మధిర, అక్టోబర్ 1 , ప్రభాతవార్త :*

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత శనివారం పేర్కొన్నారు. స్దానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమాదేవి,చైర్ పర్సన్ లతల ఆద్వర్యంలో 13 అడుగుల బతుకమ్మను ఏర్పాటు చేసి ఘనంగా బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయాలలో భాగమైన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మన బాధ్యత అని వారు తెలిపారు. తెలంగాణ యాస భాస సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వమే బతుకమ్మ ఆటపాటలను నిర్వహిస్తుందన్నారు. మున్సిపాలిటీ ఆద్వర్యంలో 13 అడుగుల బతుమ్మను ఏర్పాటు చేసి దాని చుట్టూ మహిళలు కోలాటాలతో ఆటపాటలాడుతూ సంబురాలు చేసుకున్నారు. ఈ బతుకమ్మ సంబురాలలో మున్సిపాలిటీ ఆర్ఐ రాము, వార్డు కౌన్సిలర్ బిక్కి అనిత, దీరావత్ మాధవి, గద్దల మాధురి,మేడికొండ కళ్యాణి, వైవి అప్పారావు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక హృదయం ఆశ్రమ నిర్వాహకుడికి సన్మానం

*సారపాక, ప్రభాతవార్త :*



వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా సారపాకలో గల ఒక హృదయం ఓల్ఏజ్ హోం నిర్వహిస్తున్నటువంటి మిట్టకంటి సంజీవరెడ్డికి సబ్‌కలెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా శిశు సంక్షేమ అధికారిని వరలక్ష్మిల చేతులమీదుగా అవార్డు అందజేశారు. ఒక హృదయం చేస్తున్న సేవలను గుర్తించి, మరి ఇంకా సేవలు ఒక హృదయం తరుపున చేయాలనే సబ్ కలెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. ఆశ్రమానికి పూర్తి సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికారి వరలక్ష్మి, సీడీపీవో ప్రమీల, ఎఫ్ ఆర్ఎఫ్ నరేష్, డీడ బ్ల్యూవో వరప్రసాద్, మహిళా అధికారిని హరి కుమారి తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు కొత్త రుణాలు అందజేత



*ఎర్రుపాలెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*

పీఏసీఎస్ అయ్యవారిగూడెం సంఘంలో ఖరీఫ్ 2022కు గాను 2వ విడత 48 మంది కొత్త సభ్యులకి రూ. 40లక్షల ఋణంను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం, ఎర్రుపాలెం బ్రాంచి నందు శనివారం డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు, మేనేజర్ వీరభద్రం, అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మీ, సూపర్‌వైజర్ మహేష్, భానుప్రియ, సంఘ సీఈవో మోహన్‌రావు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కి గ్రామ ప్రజలు నిరసన

*బోనకల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని గోవిందాపురం ఏలో శనివారం గ్రామ ప్రజలు రైల్వే గేటు గంటల తరబడి మూసి ఉండడంతో గ్రామ ప్రజలు గ్రామంలో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలియజేయడంతో అక్కడకు సర్పంచ్ భాగం శ్రీనివాసరావు చేరుకొని త్వరలో రైల్వే అధికారులు కలిసి సమస్య గురించి





రైల్వే అధికారులతో మాట్లాడతానని సరనపంచ్ భాగం శ్రీనివాసరావు గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంవత్సరం క్రితం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి. శాంక్షన్ అయిందని ఇంత వరకు పనులు మొదలు పెట్టకుండా ఉండడంతో గ్రామ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్పందించి రైల్వే అధికారులు అండర్ గ్రౌండ్ పనులు చేపట్టాలని సర్పంచ్ భాగం శ్రీనివాస్‌రావు రైల్వే అధికారులు కోరారు.

## అన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారు

*మధిర, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*



పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 6వ రోజు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులందరికీ దర్శనం ఇచ్చింది. ప్రత్యేకంగా ఆలయ అవరణంలో ఏర్పాటు చేసిన దశావతారం సింహాద్వారం నుండి ప్రవేశించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ శరన్నవరాత్రి సందర్భంగా దేవాలయ అద్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు మాట్లాడుతూ.... భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ శేషాబార్యులు ఆద్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.




# ప్రకాశం స్టేడియంలో సింగరేణి బతుకమ్మ వేడుకలు

**కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**

సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సింగరేణి బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ సత్యనారాయణరావు, హరిణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు. సింగరేణి ఉద్యోగినులు, స్థానిక మహిళలు పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ ఆనందరావు, టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, సీఎంవోఏఐ ప్రతినిధి రాజీవ్‌కుమార్, ఏసీఎంవో సుజాత, డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, సేవా సమితి కో ఆర్డినేటర్ మునీలా, ఇతర అధికారులు, సిబ్బంది, సేవా సభ్యులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై దాడి చేసిన ఎస్సై

**చంద్రుగొండ, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**



చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ పంచాయతీ డంపింగ్‌షెడ్డులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్సై విజయలక్ష్మి తన సిబ్బందితో దాడి చేయగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే రూ.4370 నగదుతో పాటు 3 బైకులు, 3 సెల్‌ఫోన్లు దొరకగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

## ఎంపీటీసీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**



ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఏడో రోజు యాపకాయ బతుకమ్మ సంబురాలు జరిగాయి. సీఎంకేసీఆర్ అందించిన బతుకమ్మ చీరెలతో మహిళలు సంబురాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, రాధ, రజిని, పద్మ, రమణ, కృష్ణవేణి, లహరి, ఇందు, జయ, శ్రీవల్లి, మణి, వాణి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో కొత్వాల పూజలు

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారిని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు దర్శించుకున్నారు. శనివారం శ్రీ లలితా పరమేశ్వరిదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం నవగ్రహ పూజలు చేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మహిపతి రామలింగం, చింతా నాగరాజు, బేతంశెట్టి విజయ్, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కిలారు నాగమల్లేశ్వరరావు, కాటారపు లక్ష్మీనారాయణ, కందుకూరి రాము, సర్పంచ్ అనీత, జగదీష్, బాలాజీ, గంధం వెంకటరావులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగానిర్వహించారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆడిపాడి బంగారు బతుకమ్మలను భక్తిప్రపత్తులతో కొలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాల్లో స్టెప్పులేసిన ప్రజా ప్రతినిధులు

**చంద్రుగొండ, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాల్లో భాగంగాశనివారం చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుబతుకమ్మని పేర్చి అధికారులు, ప్రజా ప్రతినిధులు బతుకమ్మ ఆడారు. అధికారులు ఎంపీడీవో అన్నపూర్ణ, సీడీపీవో నిర్మల జ్యోతి, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుల సత్యనారాయణ, ఎంపీటీసీ దారాబాబు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా పోలీసులతో పాటు టీఆర్ఎస్ నాయకులు బొజ్జ నాయక్, సత్తి నాగేశ్వరరావు, లింగయ్యలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ మెంబర్

**సుజాతనగర్, అక్టోబర్ 1- ప్రభాతవార్త:**



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపాన్ని టీపీసీసీ మెంబర్ నాగసీతారాములు దంపతులు దర్శించుకున్నారు. లలిత త్రిపుర సుందరీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు దంపతులు, మాజీ ఎంపీటీసీ భూక్యా భద్రంగి దంపతులు, సీనియర్ నాయకులు ఇస్లావత్ హాతీరాం, వస్రాం, భూక్యా మంగీలాల్, రాంబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రజా ప్రతినిధులు

**జూలూరుపాడు, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శనివారం అంబేద్కర్ సెంటర్‌లో గిరిజన ప్రజా ప్రతినిధులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు ఆరు శాతం నుంచి పది శాతం రిజర్వేషన్ పెంచుతూ నోటిపికేషన్ విడుదల చేసిన సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఆదేశాల మేరకు ఎంపీపీ లావుడ్యా సోనీ, జెడ్పీటీసీ కళావతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజనులకు రిజర్వేషన్ శాతం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. గలిగె సావిత్రి, బానోత్ పద్మ, గుగులోత్ రాందాస్, ముక్తి నరసింహారావు, నున్న రంగారావు, వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణలు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి మంటపాలను సందర్శించిన కోనేరు

**కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మంటపాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ సందర్శించారు. రామవరంలోని పలు మంటపాలను సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# అన్నదానం చేపట్టడం అమ్మవారికి ఎంతో ప్రీతికరం : ఎమ్మెల్యే

*పాల్వంచ, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:* అన్నదానం కార్యక్రమం అమ్మవారికి ఎంతో ప్రీతికరమైందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో, శ్రీనివాసకాలనీలోని ఉత్సవ మండలంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని అన్నారు.



సుమారు 1500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, కొత్వాల సత్యనారాయణ, కందుకూరి రాము, వంగా రమేష్, మనసం శరత్, గడదాసు వెంకటేష్, కొండపల్లి నాగరాజు, దుర్గారావు, కోసూరి కిరణ్, బర్ల పాపారావు, అగ్ని మండల భాస్కర్, దండుమని మంగ్యా, కిలారి సుజాత, బత్తుల మధుచంద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కూనంనేని



*కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:* గణేష్, దుర్గాదేవినవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, బోనాలు వంటి ఉత్సవాలేవైనా ఆ ఉత్సవాలు ఘనంగానిర్వహిస్తూ యువత ఆదర్శంగా నిలుస్తున్నారని, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు మన ఆచార, వ్యవహారాలను అందించే లక్ష్యంతో ఉత్సవ కమిటీలు చేస్తున్న కృషి అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు దుర్గనబస్తీలో బీఎస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపాన్ని సందర్శించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, మున్నా లక్ష్మీకుమారి, రత్నకుమారి, ఉత్సవ కమిటీ సభ్యులు పున్నంసింగ్, అనీల్‌కోరి, రాజన్న కమల్, పూర్ణ, నరేష్, గోవింద్‌సింగ్, సికిందర్‌సింగ్, పద్మ, బంతి కోర్, ఉషారాణి, మహేశ్వరిలు పాల్గొన్నారు.

## గరీబ్‌పేట పంచాయతీలో వైద్య శిబిరం

*కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో ఏరియా జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు గరీబ్‌పేట గ్రామ పంచాయతీలో శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జీకేవోసీ సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రధాన ఆస్పత్రి వైద్యురాలు అరుంధతి పాల్గొని ఉచిత మధుమేహం, బీపీ పరీక్షలు చేశారు. వైద్య సలహాలు చేశారు. పలు సూచనలు సలహాలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుర్సం సీత, హెచ్ఎం గౌరీ శంకర్, వార్డు మెంబర్ భూక్యా శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాలమహానాడు జిల్లా సహాయ కార్యదర్శిగా దాసరి రవి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:* మాలమహానాడు జిల్లా సహాయ కార్యదర్శిగా దాసరి రవి నూతనంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ఈ నియామకం చేశారు. పినపాక నియోజకవర్గ అధ్యక్షుడుగా చేసిన ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి కరోనా సమయంలో ఎంతో మందికి సహాయ సహకారాలు అందించారని , రక్తదానం చేశారని, మాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. రామకృష్ణ, జెల్లా రాజేష్, సీర చిరంజీవి, శివ వెంకటేశ్వర్లు, మహేష్; సాయి తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ నాగరాజు పాల్గొని వందేళ్ళు పూర్తి చేసుకున్న దుదియాతండా పంచాయతీ మున్యాతండాకు చెందిన భట్టు మన్ని అనే వృద్ధురాలిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా, సర్పంచ్, ఆర్ఐ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్తా కథనాలపై స్పందించిన ప్రభుత్వ వైద్యాధికారి

*చండ్రుగొండ, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:* చండ్రుగొండ మండలంలో ఓ ఆర్ఎంపీ అబార్షన్ చేసిన ఘటనపై వరుస కథనాలు వస్తున్న క్రమంలో శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి మండలంలో ఉన్న ఆర్ఎంపీలందరినీ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని అబార్షన్ చేసినట్లు వార్తా పత్రికలో వరుస కథనాలు వస్తున్న క్రమంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ వైద్యాధికారి వెంకట ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ఆర్ఎంపీలు మితిమీరిన వైద్యం చేస్తున్నారని, ఇకపై



పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మీ వద్దకు వచ్చిన పేషెంట్లకు ఫస్ట్ ఎయిడ్ చేసి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా తెలపాలని ఆదేశించారు. సెలైన్ ఎక్కించడం, బ్లడ్ టెస్ట్ రాయడం చేస్తే తగిన చర్యలు తప్పవన్నారు. కొందరు బెడ్లు ఏర్పాటు చేసి వైద్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. తాము తనిఖీలు చేసే సమయంలో సెలైన్ ఎక్కించిన బెడ్లు ఉన్నట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని ఆయనహెచ్చరించారు.




## రజనికుమారి మృతికి సీపీఐ నివాళి

*చుంచుపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



చుంచుపల్లి మండల వైస్ ఎంపీపీ, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు వట్టికొండ మల్లికార్జున్ సతీమణి రజనికుమారి మృతికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నివాళులర్పించారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## దేవినవరాత్రి మంటపంలో అన్నదానం

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:*



కల్లుగడ్డ సురేష్ ఆధ్వర్యంలో ఎదురుగడ్డ గ్రామంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవ మంటపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్ పాల్గొని ఈ అన్నదానాన్ని ప్రారంభించారు. హేమచంద్రాపురం సర్పంచ్ బందా వెంకటేశ్వర్లు, గోలి శ్రీను, కృష్ణ, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో బతుకమ్మ సంబురాలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:* స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో కరస్పాండెంట్ కాటెపల్లి నవీన్‌బాబు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపుసీతాలక్ష్మీ పాల్గొని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. దేవుళ్లని పూలతో పూజిస్తాం... ఆ పూలనే దేవతగా పూజించే సంప్రదాయం కేవలం మన తెలంగాణలోనే ఉందని అన్నారు. అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీంపాషా, సిబ్బంది పాల్గొన్నారు.



# మెడికల్ బీ కేటగిరిలో లోకల్ రిజర్వేషన్ పెంపుపై మంత్రికిసన్మానం



**కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**
మెడికల్ బీ కేటగిరి లోకల్ రిజర్వేషన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి హరీష్‌రావును సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. బీ కేటగిరిలో లోకల్ రిజర్వేషన్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో 35 శాతం బీ కేటగిరి సీట్లు ఉంటాయన్నారు. నీట్ వచ్చాక ఇవన్నీ బయటి రాష్ట్రాల వాళ్లు తన్నుకుపోతున్నారని, రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. దీంతో పలువురు విద్యార్థుల పేరెంట్స్ ఆందోళన బాట పట్టారు. ఫలితంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖా మంత్రి హరీష్‌రావు ఒక కమిటీ వేసి సమస్య పరిష్కరించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కోకాపేట్‌లోని మంత్రి నివాసం వద్ద శాలువ కప్పి సన్మానించారు. దాసరి రవిప్రసాద్, చంద్రశేఖర్, సతీష్, చిన్నపరెడ్డి, కృష్ణారెడ్డి, రాయల సతీష్‌బాబు, సయ్యద్ గౌస్, గాదె వెంకట్, దేవనపల్లి రమేష్‌లు పాల్గొన్నారు.

## శ్రీవిజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మవారు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో గల శ్రీలక్ష్మీతాయారమ్మవారు శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాల ఆరవరోజు సందర్భంగా శనివారం శ్రీవిజయలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవిజయలక్ష్మీ అలంకారంలో ఉన్న శ్రీలక్ష్మీతాయారమ్మవారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు విచ్చేసారు. అర్చకస్వాములు అక్టోబర్ 5వ తేదీన జరిగే విజయదశమి సందర్భంగా శమీ పూజ, ఆయుధపూజ, శ్రీరామలీలా మహోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. విజయలక్ష్మీ రూపంలో ఉన్న శ్రీలక్ష్మీతాయారమ్మ ముందు అనేకమంది మహిళలు పాల్గొని కుంకుమపూజలు నిర్వహించారు. అదేవిదంగా శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిత్రకూట మండలంలో శ్రీరామాయణ పారాయణ మహోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఉద్యోగ విరమణ పొందిన గల్లాకు ఘన సన్మానం

**సారపాక ప్రభాతవార్త:**



గత నలభై సంవత్సరాలుగా ఐటీసీ భద్రాచలం పేపర్ మిల్లులో అంకితభావంతో విశిష్ట సేవలందించి శనివారం నాడు ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ కార్మిక నాయకుడు గల్లా నాగభూషణంకు ఐటీసీ శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్, టీఆర్ఎస్ కేవి అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ముందుగా వారికి పూల బొకే అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం శంకర్ రెడ్డి మాట్లాడుతూ గల్లా నాగభూషణం మిల్లు అభివృద్ధికి, యూనియన్ సంఘాల బలోపేతానికి ఎనలేని కృషి చేశారని, వారి సేవలు మరువలేనివి అని, వారు మా అందరకీ ఆదర్శం అని అన్నారు. ఉద్యోగుల వేతన ఒప్పంద సమయంలో తనదైన శైలిలో కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు మంచి మెరుగైన వేతన ఒప్పందాలు విజయవంతం కావడానికి ముఖ్యపాత్ర పోషించారు. వారి ఉద్యోగ విరమణ శేష జీవితం భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో హాయిగా గడపాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ కార్మికులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలు విజయవంతం అయ్యేలా కృషి చేస్తాం

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

**భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ గురుకుల జోనల్ స్థాయి ఆటల పోటీలను ఎటువంటి అసౌకర్యం కలగకుండా బాల, బాలికలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి విజయవంతం అయ్యేలా కృషి చేస్తామని ఇంచార్జ్ ఆర్‌సిఓ(గురుకులం) ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) డేవిడ్ రాజ్ గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డితో అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రటరీ, గురుకుల స్పోర్ట్స్ ఆఫీసర్ రమేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఈనెల 12,13,14 తేదీలలో జరిగే గిరిజన సంక్షేమ గురుకుల జోనల్ స్థాయి క్రీడలను విజయవంతం అయ్యేలా చూడాలని బాలురకు, బాలికలకు వేరువేరుగా వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రస్తుతం గురుకులాలకు సంబంధించిన జోనల్సు కేటాయించినందున జోనల్ మూడులో పాత జిల్లాలైన ఖమ్మం జిల్లా, నల్గొండ జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని వారు తెలిపారు. అనంతరం ఇన్చార్జి ఆర్‌సిఓ డేవిడ్ రాజు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ల సహకారంతో ఈనెలలో జరిగే క్రీడలను తప్పనిసరిగా విజయవంతం చేస్తామని, బాలురకు కిన్నెరసాని క్రీడ పాఠశాలలో బాలికలకు భద్రాచలంలో వసతి ఏర్పాటు చేస్తామని, వారికి అన్ని రకాల వసతులతో పాటు ప్రత్యేక భద్రత కల్పిస్తామని బాలురకు భద్రయ్య, బాలికలకు మాధవి ఫిజికల్ డైరక్టర్లుగా నియమించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, కిన్నెరసాని ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సారపాక, ప్రభాతవార్త :**
గిరిజన ఆదివాసీలు ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న రిజర్వేషన్ పెంపుపై తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు జీఓ నెంబర్ 33 ద్వారా దసరా పండుగ కానుకగా 10శాతం రిజర్వేషన్ ఇవ్వడంపై గిరిజనుల కల సాకారం కావడంతో కృతజ్ఞతగా శనివారం బూర్గంపహాడ్ మండలం సారపాక గంధీనగర్ తండా నాయక్ బర్మావత్ కిషన్ నాయక్ పిలుపు మేరకు మార్కెట్ బోర్డు డైరెక్టర్ బాణోతు శ్రీను నాయక్ అధ్యక్షతన నిర్వహించిన పాలభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బూర్గంపహాడ్ జడ్పిటిసి శ్రీలత, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి హాజరై లంబాడీ కుల పెద్దల చేతులు మీదుగా కేసీఆర్ చిత్ర పటానికి పాలభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ గిరిజన పక్షపాతి అని, గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దానికి నిదర్శనం బంజారాహిల్స్ లో బంజార/ఆదివాసీ భవనాలు నిర్మించడం, సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు



అధికారికంగా నిర్వహించడం, తండాలు, గూడాలు, ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, అతి త్వరలోనే అటవీ భూములకు పట్టాలు కూడా అందిస్తారని అన్నారు. తండా నాయక్, కిషన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్ పెంపుతో గిరిజనుల కల సాకారం అయినా గత 8 ఏళ్ళుగా ఈ 10 శాతం రిజర్వేషన్ లేకపోవడంతో విద్య, ఉద్యోగ విభాగంలో సుమారు 10వేల మందికి నష్టం వాటిల్లిందని, ఈ పదివేల పోస్టులకు సూపర్ న్యూమరరి పోస్టుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఈ రిజర్వేషన్ పెంపు విషయంలో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ బియినపల్లి వినోద్ కుమార్, గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్‌కి, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తండా సెక్రెంది హర్జ నాయక్, టీఆర్ఎస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు జలగం జగదీష్, టౌన్ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, మాజీ ఎంపిటీసీ సభ్యులు భూక్య భీమ్లు, మాజీ వార్డు సభ్యులు మూడ్ శ్రీను నాయక్, భూక్య బాలకృష్ణ, భూక్య చిరంజీవి, భూక్య కృష్ణ కుమార్, టీఆర్ఎస్ నాయకులు తుపాకుల రవి కుమార్, దాసరి వెంకటరమణ, ఐటీసీ గుత్తేదారు తిరుపతి ఏసోబు, టౌన్ యూత్ అధ్యక్షుడు సోము లక్ష్మీ రెడ్డి, మణి తండా మహిళలు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండల పరిషత్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబురాలను శనివారం పలువురు మహిళా ప్రజాప్రతినిధులు అదికారులు ఆనందోత్సహాల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో చంద్రమౌళి, సీఐ దోమల రమేష్, ఎంపీవో ముత్యాలరావులు ఈ బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు. మండలంలోని పలువురు మహిళా ప్రజాప్రతినిధులు బతుకమ్మలను వివిధ పూలతో అలంకరించి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉంచి పూజలు నిర్వహించారు. ఆటపాటలతో బతుకమ్మల చుట్టూ ప్రదర్శన చేసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పూజించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సుకన్య, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, మహిళా సంఘం నాయకురాళ్ళు, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఈవోను సన్మానించిన ఐటీసీ వావ్ (ఈశ్రీఫౌండేషన్)

**సారపాక, ప్రభాతవార్త :**
సారపాక గ్రామపంచాయతీ, ఐటీసీ వావ్ (ఈశ్రీఫౌండేషన్) సంయుక్తంగా నిర్వహిస్తున్న తడి మరియు పొడి చెత్త కార్యక్రమంలో భాగంగా ఆదివారం గాంధీజయంతిని పురస్కరించుకుని శనివారం పంచాయతీ ఈవో మహేష్‌కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ వావ్ సభ్యులు మాట్లాడుతూ .. మహేష్ సేవలు అభినందనీయమని, సంస్థకు మహేష్ అన్ని విధాల సహకరించారని కొనియాడారు. అనంతరం గ్రామపంచాయతీ నుండి మొదలుకొని సింగల్ యుజుడ్ ప్లాస్టిక్ బ్యాన్ మీద ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో షాపు షాపుకు వెళ్లి పర్యావరణ కాలుష్య కారకాలుక వస్తువులను ఉపయోగించరాదని, వాడిన వారిపై అపరాధ రుసము విధించబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సూపర్‌వైజర్‌లు, బిల్ కలెక్టర్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఐటీసీ వావ్ ప్రోగ్రాం కో.ఆర్డినేటర్‌లు రమ్య, షర్ట్ కో.ఆర్డినేటర్స్ రాజేశ్వరి, రోజా, అయ్యప్ప, సౌజన్య, మరియు సీఆర్‌పీలు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**-ఆడబిడ్డల గౌరవాన్ని చాటే పూల వేడుక**

**-ఏడవరోజు వేపకాయలతో అలంకరణ**

**-ఆడిపాడిన మహిళా ఉద్యోగులు**

**-కోలాట నృత్యాలతో బతుకమ్మకు పూజలు**



*కార్పొరేషన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

తెలంగాణ ఆచార సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు ఏడవ రోజు శనివారం అంబరాన్నంటాయి. ఆడబిడ్డల గౌరవాన్నిచాటే పూల వేడుకలో మహిళా ఉద్యోగులు, మహిళలు ఉత్సాహంతో ఆడిపాడారు. ఖమ్మం నగరంలోని మమత రోడ్‌లో వివిసి గార్డెన్ నందు రాత్రి కోలాట నృత్యాలతో బతుకమ్మకు పూజలు నిర్వహించారు. వివిసి అండ్ విఆర్‌ఏ గ్రూప్ ఎండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పూల పండ్లను వేపకాయల బతుకమ్మగా పేర్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ మానవ సంబంధాలను పటిష్టం చేసే విధంగా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అభివర్ణించారు. ఎంగిలి పూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకుంటున్నారు. వివిసి అండ్ విఆర్‌ఏ గ్రూప్ చైర్మన్ వంకాయలపాటి ద్రౌపతి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ అనేది స్త్రీ సన్మానం కొరకు జరుపుకునే పండుగ అని వివరించారు. బతుకమ్మ అంటే మాతృదేవత సజీవంగా వచ్చినదని అర్థంగా అక్కడ విచ్చేసిన మహిళలకు బోధించారు. పండుగలను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందాయకంతో పాటు బతుకమ్మ సంబరాల్లో కోలాటాలలో గ్రూఫ్ ఆఫ్ కంపెనీ ఉద్యోగులు పూజించారు. నిలువెత్తు బతుకమ్మను పేర్చినెత్తిపై పెట్టుకొని మహిళాలోకం పూల పండుగను పూలతో అలంకరించి బతుకమ్మ భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం.. పల్లెల్లో అతలాకుతలం

*రఘునాథపాలెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

భారీ వర్షాల ప్రభావంతో పారిశుధ్యం పడకేసింది. పల్లె సీమల్లో ఎక్కడా చూసిన గుంతలు ఏర్పడి అతలాకుతలంగా ఉన్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం గ్రామాలను కుదిపేసింది. తక్కువ సమయంలో ఎక్కువ వర్షాలు కురవడంత పల్ల ప్రాంతాల్లో నీరు నిలిచి బాటసారులకు ప్రాణసంకటంగా ఉంది. వాగులు పొంగి చెప్టాల మీదుగా ఇంకా నీరు ప్రవహిస్తూనే ఉంది. పరిసర గ్రామాల్లో ఏర్పడిన మురికి గుంటల్లో నీటి మళ్లింపు జరగకపోవడంతో దుర్గాందం వెదజల్లుతుంది. ఇండ్ల నుంచి బయటకు రావటానికి వృద్దులు సైతం జంకుతున్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు నీటి నిల్వ వలన దోమలు సైతం స్వైరవిహారం చేస్తున్నాయి. కనీసం బ్లీచింగ్ చల్లటం, క్లోరినేషన్ చేయకపోవడం, ఇండ్ల పరిసరాల చుట్టూ మురికి కూపంగా సైడ్ కాలువలు దర్శనమిస్తున్నాయి. వర్షాల కారణంగా



గ్రామాల్లో రహదారులు భయానక వాతావరణంగా ఉన్నాయి. పంచాయతీల్లోని ప్రజాప్రతినిధులు వర్షాలు తెరిపి ఇచ్చినప్పటికి పారిశుధ్యం మీద దృష్టి సారించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

# ఉచిత రేషన్ బియ్యం పొడగింపు

**-దుకాణాల ద్వారా అమలు**

**-కరోనా సంక్షోభం నుంచి**

**-మరో మూడు నెలలు అవకాశం**

**-ఈ నెల నుండి పంపిణీ**



*ఖమ్మం రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు రేషన్ బియ్యం పథకం వరంగా మారింది. రేషన్ దుకాణాల ద్వారా అమలవుతున్న ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం గడువు కాస్తా సెప్టెంబర్ 30తో ముగిసింది. గత రెండేండ్ల నుంచి కరోనా సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తుంది. ఆహార భద్రత పథకం ద్వారా ఎలాగైనా పేదలు పస్తులుండకుండా ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కీలక నిర్ణయం తీసుకుంది. 2020 సెప్టెంబర్ నెల నుంచి

ఇప్పటి వరకు రేషన్‌ను పేదలు ఉచితంగా అందుకున్నారు.

మారో మూడు నెలల పాటు అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల వరకు పథకాన్ని పొడిగించింది. అప్పటి వరకు ఒక్కొక్కరికి ఉచితంగా ఆరు కేజీల చొప్పున బియ్యం అందనున్నాయి. అధికారికంగా ప్రకటన వెలువడగానే అక్టోబర్ మొదటి వారం నుండి పంపిణీ చేస్తారు. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్యను బట్టి దుకాణాల వారీగా ఈ నెల రేషన్ కోటా విడుదల కానుంది. ప్రతి దుకాణం ఎదుట నిర్దేశించిన సమయ వేళల్లో ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందించాలని ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా ఉచితంగా అందించే రేషన్‌బియ్యం పేదలకు కాస్తా ఉపశమనం కలగనుంది. సన్నబియ్యం అధిక ధరకు కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో ప్రజాపంపిణీ కింద రేషన్ దుకాణాల్లో మూడు నెలల పాటు ఈ బియ్యం పేదల పాలిట వరంగా మారింది.




# ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల మేళా

**-జోరుగా రిజిస్ట్రేషన్లు**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్ కిరణ్‌కుమార్**

*ఖమ్మం, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఆహార భద్రత తనిఖీల్లో శాకలో రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించారు. అందులో భాగంగా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో శనివారం జోరుగా రిజిస్ట్రేషన్ మేళా కొనసాగింది. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఫుడ్ ఇన్స్ ఫెక్టర్ రాయపూడి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. రెస్టారెంట్‌లు, హోటల్స్, కిరాణా షాపులు, బేకరీస్, స్వీట్ షాపులు, జ్యూస్ పాయింట్స్, పప్పు మిల్లులు, రైస్ మిల్లులు, వైన్ షాప్స్, బార్లు, మినరల్ వాటర్ తదితర వ్యాపార కార్యాకలాపాలు నిర్వహించే సంస్థలు రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవాలని ఫుడ్ ఇన్స్ ఫెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. గతంలో ఒకేసారి రిజిస్ట్రేషన్ పరిమితి ఉండేదని, రిజిస్ట్రేషన్ తప్పనిసరి కావడంతో ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు

**-రూ. 1.40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం**

*కార్పొరేషన్ ఖమ్మం,అక్టోబర్ 1:*



ఖమ్మం నగరంలోని పలు డివిజన్‌లలో రూ. 1.40 కోట్లతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 44వ డివిజన్ లెనిన్ నగర్‌లో రూ. 45 లక్షలు, 45వ డివిజన్ బొమ్మన సెంటర్‌లో రూ.50 లక్షలు, 31వ డివిజన్ పంపింగ్‌వెల్ రోడ్‌లో రూ. 45 లక్షలు మొత్తం రూ.1.35 కోట్లతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైయిన్స్ నిర్మాణ పనులకు మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా, మున్సిపలన కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు పాలెపు విజయ, బుడిగం శ్రీను, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శప్రాయులు మహాత్మగాంధీ

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

*ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్1 :*

ప్రార్థన, అభ్యర్థన, నిరసన అనే ఆయుధాలతో ప్రపంచానికి సరికొత్త పోరాట మార్గాన్ని చూపిన జాతిపిత మహాత్మగాంధీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మంత్రి అజయ్ ఆయనకు నివాళులర్పించారు. మహాత్మ గాంధీ అహింస, సత్యాగ్రహ దీక్షల ద్వారా స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఉరకలెత్తించారని మంత్రి కీర్తంచారు.




## ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులు మంజూరు పట్ల హర్షం

మణుగూరు,ప్రభాతవార్త, ఆక్టోబర్1:



మణుగూరు మండలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50లక్షలు నిధులు మంజూరు చేయడం పట్ల టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గంగారపు రమేష్ బూర్గుల సంజీవరావు, కట్టా రాజ్‌కుమార్, గుర్రం సృజన్, తడికమల్ల ప్రభుదాస్, మేకల రవి, రావులపల్లి వెంకటేశ్వర్లు, బోయిళ్ల రమణయ్య, రాజు, సుజాత, సిద్దుల తిరుమలరావు, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల రిజర్వేషన్ పెంపుపై ఆదివాసీ ప్రజా ప్రతినిధుల హర్షం

### -సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పినపాక ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన రిజర్వేషన్ 10% పెంపు పట్ల పినపాక మండల ఆదివాసీ గిరిజన ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మడి గాంధీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గిరిజనులకు 10% రిజర్వేషన్ ప్రకటిస్తూ జిఓ 33ను విడుదల చేశారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని మరోసారి నిరూపించారు. అన్నారు. గిరిజన రిజర్వేషన్ల పట్ల కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని ఆదివాసీ సమాజం హర్షిస్తుందన్నారు. మండల ప్రజప్రతినిధులు, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 44వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు శనివారానికి 44వ రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో కేవి రమణ, ముదిగొండ వేంకటేశ్వర్లు, పిట్టల వెంకన్న, రాజేశ్వర్ రడ్డి, గ్యాస్ రమేష్, శనగ గోపయ్య, మారపాక ముత్తమ్మ, కొవ్వాల వెంకటమ్మ, కొమ్ము పాపయ్య, ఇసంపల్లి నరహరి కూర్చున్నారు.

# దసరా ఉత్సవం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి

### మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్1:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో సద్దుల బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవం ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మణుగూరు ఏరియా జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా అధికారులతో కలిసి భద్రాద్రి స్టేడియంను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న సద్దుల బతుకమ్మ సంబురాలు, 5న దసరా ఉత్సవంలో భాగంగా రామ్‌లీలా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు ఏరియా అధికారులు పూర్తి చేయాలని సూచించడం జరిగిందన్నారు. మణుగూరు మండలంలోని పరిసర గ్రామాల ప్రజలతో పాటు సింగరేణీయులు వారి కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యంలో తరలి వచ్చి సద్దుల బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవం రామ్‌లీలా కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తరలి వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏరియా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ నెల 5న దసరా ఉత్సవంలో భాగంగా రామ్‌లీలా కార్యక్రమంలో భాగంగా భారీ బాణ సంచా కాల్చడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక స్టాల్స్ కూడా స్టేడియంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు ఫిజిరాల్డ్, డి. వెంకటేశ్వర్లు, ఎస్వోఎం వెంకటరమణ, పీవో లక్ష్మీపతిగౌడ్, డీజీఎంలు ఎస్. రమేష్, కే.వెంకట్రావ్, నర్సిరెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, డాక్టర్ శేషగిరిరావు, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వర్‌రావు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ 10 శాతంకు పెంపు పట్ల హర్షం

### జీవో నెం.33 జారీ చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వట్టం రాంబాబు

మణుగూరు,ప్రభాతవార్త, ఆక్టోబర్1:



ఎస్టీ రిజర్వేషన్ 10 శాతానికి పెంపు పట్ల టీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు వట్టం రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శనివారం మణుగూరు టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. గిరిజనుల పట్ల సీఎం కేసీఆర్‌కు ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయని రిజర్వేషన్ పెంచుతూ రిజర్వేషన్ పెంచుతూ జీవో సైతం ఇవ్వడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు గిరిజన రిజర్వేషన్ల పెంపులో కీలక భూమిక పోషించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు అను నిత్యం అండగా ఉంటామన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి రిజర్వేషన్ల ప్రక్రియ సమర్థవంతంగా ఉపయోగించు కుంటామన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు సకిని బాబురావు, చంద హరికృష్ణ, రమా, బొగ్గం రజిత, గణేష్ పాల్గొన్నారు.

## హక్కులతోపాటు బాధ్యతలు నిర్వహించాలి

### మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

మణుగూరు,ప్రభాతవార్త, ఆక్టోబర్1:



రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులతోపాటు బాధ్యతలను ప్రతి ఒక్కరు నిర్వహించాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మెజజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యతు తరగతి గదిలోనే నిర్ణయించబడుతుందని ప్రతి ఒక్కరు బాధ్యతగా నడుచుకుంటే కేసులు, కోర్టులతో పని ఉండదన్నారు. కళాశాలల్లో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పపడవద్దని ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నిరుపేదలు, మహిళలు, వృద్దులు, చిన్నారు ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు కూర్మ విజయరావు, న్యాయవాదులు ఎస్వీ రమణారెడ్డి, వాసవి, కళాశాల ప్రిన్సిపల్ విజేందర్, లక్ష్మణ్, కృష్ణ, స్వప్న, ఖలీల్, నరేందర్, అశోక్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆర్థిక సహాయం

మణుగూరు,ప్రభాతవార్త, ఆక్టోబర్1:



మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామానికి చెందిన పోతునూరి రవికుమార్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలిసిన మణుగూరు మండలం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, కుర్రి నాగేశ్వర్‌రావు, వలసాల వెంకటరామారావు, వెంకటేశ్వరరావు, మార్కొండయ్య, డి.వెంకటేశ్వరరావు, సురేందర్, సత్యవతి, నాని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన ఇల్లెందు ఏరియా : జీఎం




**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లెందు ఏరియా సెప్టెంబర్ నెలలో నిర్థేశించిన లక్ష్యాన్ని అధిగమించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. జీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ నెలకు నిర్దేశించిన 4.14 లక్షల టనున్నలకు గాను 4.51 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 109 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 22.41 లక్షల టన్నులకు గాను ఇప్పటి వరకు 21.65 లక్షల టన్నులతో 97 శాతం సాధించిందని తెలిపారు. సెప్టెంబర్ నెలలో 69 రేకుల బొగ్గును రవాణా చేశామన్నారు. కోయగూడెం ఓసీ నుంచి బొగ్గును 1.49 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామని, వర్షాల వల్ల ఉత్పత్తికి కొంత ఆటంకం కలిగిందని తెలిపారు. నూతన ఓసీ లో పనులు వేగవంతం చేసినట్లు వివరించారు. అటవీశాఖ భూముల కొరకు దరఖాస్తు చేయడం జరిగిందని, సంబంధించిన అధికారులు పరిశీలనకు రవాల్సి ఉందన్నారు. నూతన ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో రేమిడియేషన్ పనులు ఏబై శాతం పూర్తి అయ్యాయని, ఈసీ పంపడం జరిగిందన్నారు. అక్టోబర్ 15 వరకు పనులన్నీ పూర్తి అవుతాయని తెలిపారు. అందరి సౌకర్యార్థం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.15 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు సింగరేణి యాజమాన్యం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. ఇల్లెందు భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జేకే కాలనీ, 24 ఏరియాలో వివిధ రకాల శిక్షణల కొరకు దరఖాస్తు చేసుకున్న 100 మంది మహిళలకు శిక్షణ కేంద్రాలను ప్రారంభించామన్నారు. అదే విధంగా గృహ రుణం వడ్డీ చెల్లింపు పథకంలో 210 మంది కార్మికులు లబ్ధి పొందారన్నారు. మొబైల్ మెడికల్ క్యాంపు ద్వారా కోయగూడెం పరిసర గ్రామాల్లో 234, జేకే ఓసీ పరిసర గ్రామాల్లో 387 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను అందజేసినట్లు వెల్లడించారు. దసరా పండుగ అడ్వాన్స్‌ను కార్మికులకు రూ.25 వేలు చెల్లించామన్నారు. ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఏజీఎం (ఐఈ) ఎం.గిరిధరరావులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ జాతరకు ప్రజలు తరలి రావాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు మండలం నిజాంపేట, రేపల్లెవాడ గ్రామాల సమీపంలో సుమారు 70 ఏళ్ల చరిత్ర కలిగిన కోటమైసమ్మ జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రవాలని సర్పంచి అలెం కౌస్యల్య, ఆలయ ఛైర్మన్ ఎస్.శోభన్‌బాబులు కోరారు. శనివారం స్థానిక ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడారు. ఈనెల 4న నిజాంపేట, రేపల్లెవాడ, ముకుందాపురం గ్రామాల నుంచి భారీ ఎత్తున కోటమైసమ్మకు బోనాలు సమర్పించడం జరగుతుందని తెలిపారు. ఈనెల 5 నుంచి 7 వరకు జాతర ఉంటుందని తెలిపారు. ఈ జాతరకు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు సుత్రపు సమ్మయ్య, గాజుల వెంకన్న, బానోత్ వెంకటేశ్, పుల్లయ్య, చుక్కా నాగరాజు, బి.లక్ష్మణ్‌స్వామి, పూనెం శ్రీరాములు, కల్తి స్వామి, భట్టు లింగయ్య, శీలం వెంకటేశ్వర్లు, డి.రాములు, బి.మంగీలాల్, బింకి కృష్ణ, మూతి ముత్యాలు, సీహెచ్ వెంకన్న, వి.ముసలయ్య, బానోత్ లాలు, దొంతు నరేష్, భూక్యా శంకర్, జర్పుల సందీప్‌లు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం ఎన్నో అగ్రిమెంట్లు చేసిన చరిత్ర ఏఐటీయూసీది



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి కార్మికుల కోసం ఎన్నో ఎగ్రిమెంట్లు చేసిన చరిత్ర ఏఐటీయూసీదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె.సారయ్య తెలిపారు. శనివారం జేకే ఓసీలో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు లాభాల వాటకు బాట వేసింది కేఎల్ మహేంద్ర అని తెలిపారు. ఏఐటీయూసీ నాయకులను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదని అన్నారు. సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించి 30 శాతం వాటాపై అన్యాయం జరిగిందని, ప్రభుత్వం, యాజమాన్యం, సింగరేణి కార్మికులను మోసం చేసిందని ఆరోపించారు. గుర్తింపు సంఘం వైఫల్యం వల్లే సింగరేని యాజమాన్యం లాభాలను తక్కువగా చూపించి యూనియన్‌లు లేకుండా ప్రభుత్వంతో ప్రకటన చేయించిందన్నారు. ఏఐటీయూసీ చేసిన విమర్శలను తట్టుకోలేకనే టీబీజీకేఎస్ యూనియన్ నాయకలు పరిజ్ఞానం లేదనడం వారి మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. ఏఐటీయూసీ యూనియన్ చరిత్ర తెలుసుకోకుండా టీబీజీకేఎస్ నాయకుల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కార్మికులకు ఏ ఒక్క ఎగ్రిమెంట్ చేయలేదని ఆరోపించారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్నా, లేకున్నా ఎన్నో ఎగ్రిమెంట్లు కార్మికుల సంక్షేమం కోసం చేయడం జరిగిందన్నారు. కార్మికుల హక్కుల కోసం జైలుకు వెళ్లిన చరిత్ర ఏఐటీయూసీ నాయకులదని తెలిపారు. సింగరేణిలో గుర్తింపు ఉన్నా, లేకున్నా నిరంతరం కార్మికుల హక్కుల కోసం, సంస్థ పరిరక్షణ కోసం పోరాడుతున్న ఏఐటీయూసీ నాయకులను విమర్శించే నైతిక హక్కు టీబీజీకేఎస్ నాయకులకు లేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణిలో లాభాల్లో వాటా హక్కును సాధించి పెట్టిన ఘనట తమ సంఘానిదేనని తెలిపారు. గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో 10 నుంచి 17 శాతం వరకు ముఖ్యమంత్రులు, అధికారులతో మాట్లాడి వాటా ఇప్పించిన ఘనత కూడా ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు లాభాల్లో వాటా చెల్లింపు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి చర్చించిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. పరిజ్ఞానం లేనిది, గుర్తింపు సంఘం నాయకులకని, పరిజ్ఞానం ఉండి కార్మికుల సమస్యలపై సమ్మెలు, పోరాటాలు చేసి ఎన్నో హక్కులు సాధించి ఎగ్రిమెంట్లు చేసిన చరిత్ర ఏఐటీయూసీ నాయకులదని స్పష్టం చేశారు. పిట్ సమావేశంలో పిట్ కార్యదర్శి సంజీవచారి, సుందర్, గడదాసు నాగేశ్వరరావు, గాలిబ్, తిరుమలరావు, అమ్మ ఆంజనేయులు, జక్కుల శ్రీనివాస్, లింగయ్య, టి.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచడాన్ని హర్షిస్తూ జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఇల్లెందులోని జేకే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం గిరిజన రిజర్వేషన్ పెంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, చీమల వెంకటేశ్వర్లు, కల్తి పద్మ, వెంకట నర్సయ్య, చీమల వీరభద్రం, పూనెం కవిత, మంకిడి కృష్ణ, రామయ్య, తాటి మౌనిక, చాట్ల భాగ్యమ్మ, నూనావత్ తిరుపతి, తాటి చుక్కమ్మ, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, తాటి యశోద, ఉపసర్పంచులు తాటి రాంబాబు, ఎల్లయ్య, నాయకులు సువర్ణపాక సత్యనారాయణ, ముక్తి కృష్ణ, తాటి బిక్షం, శారద, నాగార్జున, పాయం ఆంజనేయులు, కాకటి భార్గవ్, స్వామి, కోరం నాగేశ్, మడుగు సాంబమూర్తి, చల్లా శ్రీనివాస్, బొల్లి రాజు, శివ, బండి ఆనంద్, కుంట రాజు, దుంపటి సాయి, ఆఫ్రిద్‌లు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




**టేకులపల్లి, ప్రభాతవార్త:**

సీపీఐ 24వ జాతీయ మహాసభలన జయప్రదం చేయాలని జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ రాంచందర్ పిలుపు నిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 14 నుంచి18 వరకు విజయవాడలో జరుగు జాతీయ మహాసభలు జరుగుతుందని, 14వ తేదిన జరిగే ప్రజాప్రదర్శన భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, అయిత శ్రీరాములు, బండి వీరభద్రం, తేజావత్ మధు, ఇస్లావత్ రవీందర్, భూక్య దీప్లా, జి.సోని తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థినికి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర కమీషనర్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈపీటీఆర్ఐ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని కొమురం శిరీష ప్రథమ స్థానం నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొలారపు పద్మ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఓజోన్ పరిరక్షణ-విద్యార్థుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం కెమిస్ట్రీ అధ్యాపకురాలు పి.శారద, ప్రథమ స్థానంలో నిలిచిన కొమురం శిరీషను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో బతుకమ్మ వేడుకలు నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లెందు ఏరియాలో శనివారం బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ఆధ్వర్యంలో కార్యాలయ మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆట, పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఏరియా సర్వే అధికారి బాలాజీనాయుడు, అధికారుల సంఘం కోశాధికారి పసుల రమేష్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు సుదర్శనం రంగనాథ్ పాల్గొన్నారు.

# శ్రీ ధనలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు

## వైభవంగా సామూహిక హారతి

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

47వ శరన్నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం అమ్మవారు భక్తులకు శ్రీ ధనలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురష్కరించుకొని పురోహితుల ఆధ్వర్యంలో ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను, సహస్ర నామార్చనలను నిర్వహించారు. వీటితో పాటు 108 మంది సుమంగళీ స్త్రీలచే అమ్మవారికి సామూహిక హారతి కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు. అదే విధంగా స్థానిక రామాలయం





వద్ద, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, డ్రైవర్ కాలనీలో, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో నారంవారిగూడెం విజయభవాని అమ్మవారి ఆలయం, ఫైర్‌కాలనీలో, గుర్రాలచెరువు సమీపంలో గల కనకదుర్గమ్మ ఆలయం వద్ద శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మారుతీనగర్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో, అటెండర్ కాలనీలో ఉత్సవాలను జరుపుతున్నారు. సాయంత్రం పలుచోట్ల బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.

## విఆర్ఎలకు నిత్యావసర సరుకులు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మనుగొండ వెంకటముత్యం తన చిన్నారి చిట్టితల్లి పుట్టిన రోజు పురష్కరించుకొని విఆర్ఎలకు శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పలు డిమాండ్‌ల సాధనకై విఆర్ఎలు గత 69 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ నేపధ్యంలో వారికి బియ్యం, నిత్యావసర సరుకులను తహశీల్దార్ చల్లా ప్రసాద్ చేతుల మీదుగా 14 మంది విఆర్ఎలకు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం విఆర్ఎ సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు.

## రోడ్డుపైకి వేలాడుతున్న ముళ్ల తీగలు

### ఇబ్బందులు పడ్డ వాహనదారులు



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నుండి భద్రాచలం వెళ్ళే ప్రధాన రోడ్డుపై ఓ చెట్టుపై నుండి ముళ్ళ తీగలు కిందకు వేలాడుతూ దర్శనమిచ్చాయి. దీంతో వాటిని తప్పించుకునే ప్రయత్నంలో వాహన దారులు నానా ఇబ్బందులు పడ్డారు. కొందరికి గాయాలు అయ్యాయి. కాగా వాహన దారులు ఇబ్బందులను గమనించిన స్థానిక పంచాయతీ వాటిని తొలగించడం జరిగింది.

## పామాయిల్ కర్మాగారం వద్ద రైతుల ఆందోళన



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని నారంవారిగూడెం సమీపంలో గల పామాయిల్ కార్మగారం వద్ద రైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగు రోజులుగా కర్మాగారంలో గెలలను దిగుమతి చేసుకోక పోవడంతో దాదాపు 500ల ట్రాక్టర్‌లు గెలలతో నిలిచిపోయాయి. కాగా ఇప్పుడు 1వ తేదీ రావడం, కొత్త రేటు భారీగా తగ్గడంతో రైతులు ఆందోళన చేశారు. మేము మూడు రోజులోగా వాహనాలు నిలిపి ఉంచామని మాకు సెప్టెంబర్ ధర నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కర్మాగార యాజమాన్యం వెంటనే స్పందించాలని పేర్కొన్నారు.

## కెమిలాయిడ్స్‌లో రక్తదాన శిబిరం




అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల కెమిలాయిడ్స్ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జాతీయ రక్త దాతల దినోత్సవం పురష్కరించుకొని కెమిలాయిడ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరం ఆశ్రమ హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. కాగా పలువురు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెమిలాయిడ్స్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## టన్ను పామాయిల్ ధర ధమాల్

### ఆందోళనలో రైతాంగం

### అక్టోబర్ నెలకు టన్ను ధర రూ.12,995లు



అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

టన్ను పామాయిల్ ధర అమాంతం తగ్గడంతో పామాయిల్ రైతులు నిరాశకు గురౌతున్నారు. అక్టోబర్ నెలకు గాను ఆయిల్‌ఫెడ్ అధికారులు టన్ను పామాయిల్ ధర రూ.12,995లు ప్రకటించారు. గత నెల 16,295లుగా ఉన్న ధర ఏకంగా రూ.3300లు తగ్గడం జరిగింది. భారీగా పామాయిల్ గెలల ధర తగ్గడం ఐదు నెలల వ్యవధిలో రూ.10వేలకు పైగా ధర తగ్గడంతో రైతులు దిగులు పడుతున్నారు.

## పాలు,పండ్లు పంపిణీ

దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 1 ప్రభాతవార్త :

మండలంలో పలు సేవా కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేస్తూ, సామాజిక వేత్తగా పేరుగాంచిన మండల వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు జన్మదినోత్సవ వేడుకల్లో వివిద ప్రైవేట్ వైద్యశాలల్లోని రోగులకు పాలు పండ్లు శనివారం పంపిణీ చేశారు. ఆయన కార్యాలయంలోడాక్టర్ మన్యం రమేష్‌బాబు,యన్ .సత్యనారాయణ, కె.వి.సత్యనారాయణ, న్యూబాలాజీ క్లాత్ షోరూమ్ యాజమాన్యం సబ్బిశెట్టి సాయికుమార్‌లు కేక్ కట్ చేశారు. యంపడివో చంద్రశేఖర్, యంపిపి సోయం ప్రసాద్‌లూ కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రం కోఆర్డినేటర్ గా, జిల్లా ఆరన్యవైశ్య సంఘం, లయన్స్ క్లబ్స్, వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక మందికి ఆర్ధిక వితరణ చేశారన్నారు. క్లబ్స్ ద్వారా ప్రాధమిక పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో సరస్వతి ,మహాత్మా గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో జారే ఆదినారాయణ, కోమలి, పసుపులేటి కృష్ణ,శివకృష్ణ, పాత్రికేయులు ఈశ్వర్, శ్రీనివాస్, మల్లేశ్వరరావు ,సాయికుమార్ ఉన్నారు.




## ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

### బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు



దమ్మపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

దసరా పర్వదినాన్ని పురష్కరించుకొని మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో శరన్నవరాత్రి వేడుకలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారికి పురోహితుల ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు, కుంకుమార్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ నాయకులు అవాకులు, చెవాకులు ఆపండి:సిపిఎం



దమ్మపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

మునుగోడు ఎన్నికలలో కమ్యునిష్టులు తెరాసకు మద్దతుపై అవాకులు, చెవాకులు పేలటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తీవ్రంగా ఖండించారు. శనివారంనాచారలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఇల్లు చక్కపెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. దేశానికి ప్రధాన శత్రువుగా ఉన్న మతతత్వ పార్టీ బిజెపిని ఎదుర్కొనడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందన్నారు. మత తత్వానికి, హిందు మతోన్మాదానికి వ్యతిరేకంగా నిజమైన పోరాటం చేసేది కమ్యునిష్టులే అన్నారు. ఇదే క్రమంలో తెరాస ప్రభుత్వం పోడు భూములకు కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డా లక్ష్మినారాయణ ,కొక్కెర పాటి పుల్లయ్య, ముదిగొండ రాంబాబు, మోరంపూడి శ్రీనివాసరావు, చిరంజీవి, వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, కేశవరావు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



దమ్మపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గౌడబజార్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా పలువురు మహిళలు ఆకట్టుకునే విధంగా పలు రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసుకొని వచ్చి వాటి వద్ద ఆడిపాడారు. బతుకమ్మలు తీసుకువచ్చిన మహిళలకు బిజెపి నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా ప్రసాదరావు, దారా నాగేశ్వరావు, పాకనాటి లక్ష్మణరావు, ఎర్రగోర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నాను.. అధైర్యపడొద్దు-పొంగులేటి భరోసా

**కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 1**

మీరు ఎలాంటి ఇబ్బందులు పడవద్దు..మీ కుటుంబానికి అండగా ఉంటాను. పిల్లల చదువు గురించి బెంగ అవసరం లేదు...అని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో బాదపడుతున్న బాధిత కుటుంబానికి శనివారం పరామర్శించి భరోసా కల్పించారు. సింగరేణి మండలం బీసికాలనీకి చెందిన రావుల రాఘవులు దినసరి కూలి, బార్య రమాదేవి, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. రాఘవులుకు రెండు కిడ్నీలు పాడై అనారోగ్య పరిస్తితిలో ఇబ్బందులు పడుతున్న క్రమంలో బాధితుడ్ని పొంగులేటి పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్య చికిత్స కోసం ఎలాంటి ఇబ్బందులు పడవద్దని



కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలుపుతూ ఆర్దికంగా కొంత సహాయం అందించారు. పిల్లలకు విద్యాపరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,జిల్లా తెరాస నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల రైతుబందు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, మాదారం సర ్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మాజీ ఎంపిపి బానోతు పద్మావతి, బానోతు దేవ్లానాయక్,సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఆలోతు ఈశ్వరీ నందరాజ్, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు పాండ్యానాయక్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, కారేపల్లి ఉపసర్పంచ్ మానికొండ నాగేశ్వరరావు, నర్సి ంగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, మండెపూడి సత్యనారాయణ, దారావత్ రాంబాబు, ఎస్‌కె సైదులు, గుగులోతు రవి, మజీద్‌ఫాషా, ఎస్‌కె షఫీ, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు అడ్డగోడ అయిలయ్య పాల్గొన్నారు.

# మండలంలో మాజీ ఎం.పి. సుడిగాలి పర్యటన

**కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 1**

సింగరేణి మండలంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా కారేపల్లి, భల్లూనగర్‌తండా, వెంకటి యా తండా, కొమ్ముగూడెం, ముత్యాలగూడెం, గాంధీనగరం, ఎర్రబోడు, బాజు మల్లాయిగూడెం,





మొట్లగూడెం, గాదెపాడు, గుడితండా, బోటితం డా, గేటురేల కాల యపల్లి, చిన్నమడెంపల్లి, సీతారాంపురం, ఉసిరికాయలపల్లి, పోలంపల్లి, భాగ్యనగర్‌తండా తదితర గ్రామాలలో పర్యటించి బాదిత కుటుంబాలను పరామర్శించటంతోపాటు పలు కుటుంబాలకు ఆర్దికంగా సహాయం చేసారు. అదేవిధంగా మొట్లగూడెం, చీమలపాడు గ్రామాలలో మహిళలచే నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,జిల్లా తెరాస నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల రైతుబందు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, మాదారం సర ్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మాజీ ఎంపిపి బానోతు పద్మావతి, బానోతు దేవ్లానాయక్,సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఆలోతు ఈశ్వరీ నందరాజ్, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు పాండ్యానాయక్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, కారేపల్లి ఉపసర్పంచ్ మానికొండ నాగేశ్వరరావు, సక్రునాయక్, దర్మసోతు మౌనిక, మారు



సక్రునాయక్,ఈదర కోటేశ్వరరావు, నర్సి ంగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, మండెపూడి సత్యనారాయణ, దారావత్ రాంబాబు, ఎస్‌కె సైదులు, గుగులోతు రవి, మజీద్‌ఫాషా, ఎస్‌కె షఫీ, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు అడ్డగోడ అయిలయ్య పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

**వైరా,అక్టోబర్01,ప్రభాతవార్త:**

వైరా షిరిడి సాయిబాబా మందిరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. షిరిడి సాయి మందిర కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజల ఏర్పాట్లను 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, కొదుమూరి భాగ్యలక్ష్మి, రంగా వాసవి, తన్నీరు కృష్ణవేణి నిర్వహించారు. పట్టణంలోని మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో కుంకుమార్చనలో పాల్గొన్నారు. అమ్మవారి పసుపు కుంకుమలతో, భక్తిశ్రద్ధలతో పూజించి మహాలక్షినమ దేవి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు రంగుపట్ల ప్రసాద్‌శర్మ, సాంప్రదాయ సిద్ధంగా మహిళా భక్తులచే కుంకుమ పూజలు జరిపించారు. షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీమహాలక్ష్మి దేవి అమ్మవారి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. సుమారు 200 మంది మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చనలు జరిపారు. ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలను మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతులు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజల్లో



పాల్గొన్న మహిళా భక్తులకు డ్రాలో గెలుపొందిన వారికి ప్రైజులు అందించారు. ఈ కార్యక్రమంలో మందిర చైరనమన్ పొడపాటి నాగేశ్వరరావు, సెక్రటరీ రాయల నారాయణరావు, కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, లగడపాటి బోస్, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, రాయల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా పండుగలు జరుపుకోవాలి: బత్తుల గీత

**వైరా,అక్టోబర్01,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి కమిటీ వారి సహకారంతో బతుకమ్మ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు 2వ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత, జిల్లా సెక్రటరీ నంబూరి మధు నగదు బహుమతులు అందజేశారు. బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలను కులమతాలకతీతంగా కలిసికట్టుగా జరుపుకోవాలని ఆమె అన్నారు. ప్రజలందరిని ఒక తాటిపైకి తెచ్చి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ కమిటీని ఆమె ప్రశంసించారు. అనంతరం ఉత్తమ బతుకమ్మ




రూ. 2116లు సంగిశెట్టి పద్మ, ద్వితీయ బతుకమ్మ గోవిందమ్మకు రూ. 1116లు, తృతీయ బతుకమ్మలకు రూ. 516లు బత్తుల పద్మలకు నగదు అవార్డులు గద్వాల రవి, వనమా మల్లికార్జున్‌రావు, కొణతాలపల్లి నగేష్ అందించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో గద్వాల రవి, ఏపూరి రాజారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మహాలక్షినమ దేవాలయం చైర్మన్ తిరుపతి శ్రీను, బత్తుల శ్రీనివాసరావవు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 1**

తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపి, తెరాస నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కారేపల్లిలో దళితబంధు పథకం మండల తెరాస ఉపాధ్యక్షురాలు కింద పప్పుల నిర్మలకు మంజూరైన యూనిట్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రబుత్వం అందజేసిన ఈ పథకాన్ని లబ్దిదారులు తమ ఆర్దిక పరిపుష్టితకు వినియోగించుకోవాలన్నారు. అర్హులైన లబ్దిదారులు వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్తానం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,జిల్లా తెరాస నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల రైతుబందు కన్వీనర్ గుగులోతు శ్రీనునా యక్, మాదారం సర ్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మాజీ ఎంపిపి బానోతు పద్మావతి, బానోతు దేవ్లానాయక్,సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఆలోతు ఈశ్వరీ నందరాజ్, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు పాండ్యానాయక్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారా వు, కారేపల్లి ఉపసర్పంచ్ మానికొండ నాగేశ్వరరావు, నర్సి ంగ్ శ్రీనివాస రావు, అడపా పుల్లారావు, మండెపూడి సత్యనారాయణ, దారావత్ రాంబాబు, ఎస్‌కె సైదులు, గుగులోతు రవి, మజీద్‌ఫాషా, ఎస్‌కె షఫీ, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు అడ్డగోడ అయిలయ్య పాల్గొన్నారు.

## దుర్గమ్మ అమ్మవారికి పొంగులేటి పూజలు



**కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 1**

కారేపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో దేవీనవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెరాస బిసి సెల్ మండల అద్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర యంలో నిర్వాహక కమిటి సబ్యులు పూర్ణకుంబంతో ఘన స్వాగతం పలికారు. అ పూజారి సాయిశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్దప్రసాదాలు అందజేసారు. నిర్వాహక కమిటి మాజీ ఎంపిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,జిల్లా తెరాస నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల రైతుబందు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, సర ్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, బానోతు పద్మావతి, బానోతు దేవ్లానాయక్, సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఆలోతు ఈశ్వరీ నందరాజ్, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు పాండ్యానాయక్, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఉపసర్పంచ్ మానికొం డ నాగేశ్వరరావు, నర్సి ంగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, మండెపూడి సత్యనారాయణ, దారావత్ రాంబాబు, ఎస్‌కె సైదులు, గుగులోతు రవి, మజీద్‌ఫాషా, ఎస్‌కె షఫీ, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు అడ్డగోడ

# తీరొక్క పూలతో పూల సంద్రంలా వి.ఎం. బంజర్

**- భారీ బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు- బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు సండ్ర**

*పెనుబల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ మహిళలందరికి బతుకమ్మ చీరలు అందజేయడమే కాకుండా, అధికారికంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలంలో అధికారికంగా బతుకమ్మ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, ఐసిడిఎస్, ఐకెపి, మహిళా ప్రజాప్రతినిధులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలను తీరొక్క పూలతో తీర్చిదిద్దుకుని, మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి, మహిళలతో కలిసి మండల పరిషత్ కార్యాలయం నుండి వి.యం. బంజర్ రింగ్ సెంటర్ వరకు జరిగిన బతుకమ్మ సంబరాల్లో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వియం. బంజర్ రింగ్ సెంటర్లో జరిగిన ఉత్సవాల్లో మహిళలను ఉద్దేశించి సండ్ర మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడింది రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు గౌరమ్మ ఆశీస్సులు మెండుగా ఉండాలని, మహిళలు తమ కోరికలను గౌరమ్మ తీర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, ఎంపిడిఓ మహాలక్ష్మి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల



లక్ష్మణరావు, ఏపిఎం నాగ పుల్లారావు, ఐసిడిఎస్ ఏసిడిపిఓ మెహరున్నీ సాబేగం, సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, లత, లక్ష్మీకాం తం, సర్పంచ్‌లు భూక్య పంతులి, దొడ్డ పనేని శ్రీదేవి, ఎంపిటిసిలు వంగా ఝాన్సీ, చీపు లక్ష్మీకాంతం, రావు రత్నకుమారి, రాజిన్ని వెంకట రమణ, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వర రావు, తిరుమలశెట్టి నాగరాజు, నాయకులు బెల్లం కొండ చలపతిరావు, తేజావత్ తావూ నాయక్, భూక్య ప్రసాద్, కోమటి ప్రసాద్, దొడ్డ పనేని రవి, తాటి మారేశ్వరరావు పాల్గొన్నారు.

# రహదారి భద్రత - మన బాధ్యతపై అవగాహన సదస్సు

*పెనుబల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదాల వలన కలుగుతున్న సామాజిక, ఆర్థిక, ప్రాణ నష్టం తెలియజేసేందుకు మండల పరిధిలోని లింగగూడెం గ్రామం రామాలయం ఆవరణలో రహదారి భద్రత – మన బాధ్యత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. లింగగూడెం డాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, పెనుబల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హనోక్ ముఖ్య వక్తలుగా ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అతి వేగం, అజాగ్రత్త, వాహనం కండీషన్ లేకపోవడం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడిపే విషయంలో క్షణకాలంలో జరిగిన తప్పు జీవితకాలం సాధిస్తుందన్నారు. వాహనాలు నడిపపే వారికి సరైన అవగాహన లేక రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నన వారిలో పేద వర్గాల వారే ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వ సర్వేలు చెబుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులు ఈ ప్రమాదాల్లో ఎక్కువగా చనిపోతున్నారని అన్నారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, పద్దం నారాయణ, పెంటయ్య, లింగగూడెం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు చీకటి రామారావు, నరసింహారావు, రామాలయం కమిటీ అధ్యక్షులు దారా అప్పారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిని దర్శించుకున్న జీఎం దంపతులు

*సత్తుపల్లి,అక్టోబర్ 1, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు ఆవరణలో శరన్నవరాత్రుల దుర్గా మాత దేవి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జక్కం రమేష్ దంపతులు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జీఎం దంపతులకు ఓసీ పీఓ నర్సింహారావు మర్యాధలతో ప్రత్యేక స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో జీఎం రమేష్ ప్రత్యేక పూజలు చేసి ఓసీలోని ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది అందరూ ఆ యురారోగ్యాలతో ఐక్యమత్యంగా ఉండి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకతకు దోహదపడే విధంగా అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మహా అన్నదానంలో జిఎం రమేష్ దంపతులు సిబ్బంది, కార్మికులతో సహపంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా టీబీజీకె ఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఎస్ఓటూ జీఎం శ్రీ రామ్ రమేష్, ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, కిష్టారం జెవీఆర్ రోసీ పీఓలు నర్సింహారావు, ఎస్. వెంకటాచారి, లుకిష్టారం, పీవీకే, జేవీఆర్ మేనేజర్లు ఎం. వెంకటేశ్వరరావు, పి. శ్రీనివాస్,



రాంసుబ్బారెడ్డి, కిష్టారం రక్షణ అధికారి గోపి కిషోర్, చెరుకుపల్లి సర్పంచ్ ఇర్ప లలిత జగదీష్, ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ కృష్ణ, వెల్ఫేర్ అధికారి సందీప్, కిష్టారం ఓసీ అధికారులు, టెంపుల్ కమిటీ సభ్యులు, ఓసీ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓసీలలో ఉత్పత్తి, ఉత్పాదకతపై సింగరేణి సీఎండి వీడియో కాన్ఫరెన్స్

**జేవీఆర్ ఓసీలో సమావేశానికి హాజరైన సింగరేణి జీఎం, అధికారులు**

*సత్తుపల్లి,అక్టోబర్ 1, ప్రభాతవార్త:*

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత, ఓబీ వెలికితీత, రక్షణ, నాణ్యత మరియు రవాణా వంటి వాటిపై సింగరేణి సీఎండి శ్రీధర్ సింగరేణి భవన్ నుంచి శనివారం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా సత్తుపల్లి జేవీఆర్ ఓసీ కార్యాలయంలో సింగరేణి జీఎం జక్కం రమేష్, ఇతర అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తిపై చర్చించారు. వర్షాకాలం మిగిలి ఉన్న కాలంలో ఉత్పత్తి అధికమించేందుకు సరైన చర్యలు



చేపట్టి ఉత్పత్తి టార్గెట్ వారిగా శ్రద్ద తీసుకొని అధిగమించాలని సీఎండీ శ్రీధర్ సూచించారు. కొత్తగూడెం ఏరియాకు 2022-23 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ టార్గె ట్ 8.34 లక్షల టన్నుల ఉత్పత్తికి గాను 8.11 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 97 శాతం సాధించడం జరిగిందని అన్నారు. అలాగే 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 59.48 లక్షల టన్నులకు గాను 53.86 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 91 శాతం సాదించడం జరిగింది. రోడ్డు మరియు రైల్వే ద్వారా సెప్టెంబర్ నెలలో 9.25 ల క్షల టన్నులు మరియు ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 30 వరకు 57.64 ల క్ష ల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందని జిఎం రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో జిఎం తో పాటు ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, ఏజీఎం సివిల్ సూర్య నా రాయణ , జేవీఆర్, కిష్టారం ప్రాజెక్టు ఆఫీసర్‌లు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహా రావు,డిజిఎం పర్సనల్ శామ్యూల్ సుధాకర్, డీజీఎం (ఐఈ) యోహాన్, జేవీఆర్ ఓసీ వెల్ఫేర్ అధికారి దేవదాస్ పాల్గొన్నారు.




# వైద్య శిబిరం విజయవంతం



*సత్తుపల్లి,అక్టోబర్ 1, ప్రభాతవార్త:*

సత్తుపల్లి లయన్స్‌క్లబ్ మరియు జీవీఎం ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వేంసూరు మండలం మర్లపాడు గ్రామాలలో శనివారం ఏర్పాటు చేసిన నేత్ర , కార్డియాలజీ వైద్య శిబిరం విజయవంతమైంది.

ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించగా, ప్రముఖ కార్డియాలజిస్టు ప్రవీణ్ కుమార్ ,షుగర్, బీపీ వైద్యులు కె. సత్యనారాయణరెడ్డి, దంత వైద్యులు కె. రామ్ హరీశ్‌లు 107 మందికి గుండె పరీక్షలు, 92 మందికి బీపీ, షుగర్ పరీక్షలు, 155 మందికి కంటి పరీక్షలు చేయగా వీటిలో 35 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరం అని గుర్తించారు. 45 మంది దంత పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామానికి చెందిన లచ్చన్నగూడెం సొసైటీ అ ధ్యక్షులు గండ్ర సోమిరెడ్డి తల్లిదండ్రులు గండ్ర వీరవెంకటరెడ్డి , మహాలక్ష్మీల దంపతుల జ్ఞాపకార్థం ప్రీజర్ బాక్స్‌ను వితరణగా సండ్ర చేతుల మీదుగా గ్రామ వైకుంఠ దామానికి అందజేశారు. గొప్ప మానవతా ధృక్పధంతో ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తున్న జీవీఎం ఫౌండేషన్ బాధ్యులు లయ న్స్ క్లబ్ వారిని వెంకట వీరయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎన్. వెంకటేష్ ," సీఐ సీహెచ్.హనోక్, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సత్తుపల్లి లయన్స్‌క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు మంద పాటి ప్రభాకర్‌రెడ్డి, దొడ్డా కృష్ణయ్య, ట్రెజరర్ రమేష్, ధార కృష్ణారావు, లయన్స్‌క్లబ్ బాధ్యులు తోట రమేష్, కొత్తూరు సత్యనారాయణ, గండ్ర మాథవరెడ్డి, గండ్ర జయ, రామచంద్రారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, దూమా శ్రీనివాసరెడ్డి, భీమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జక్కం ప్రసాద్, సాంబ శివ గుప్తా పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో చర్చి నిర్మాణానికి శంకుస్థాపన



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 1*

మండల పరిదిలోని కుర్నవల్లిలో నూతన చర్చి నిర్మాణానికి ఆర్సీఎం చర్చి సీనియర్ ఫాదర్ పి జోజప్ప శనివారం శంకుస్తాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్నవల్లిలో పాత చర్చి శిథిలావస్తకు చేరడంతో దాని స్తానంలో రూ. 25లక్షలతో నూతన చర్చిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. త్వరితగతిన చర్చి నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఇతరులకు ఉపయోగపడాలని అన్నారు. క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయిలూరి లక్ష్మీ, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, అన్నం కోటారెడ్డి, అయిలూరి శివారెడ్డి, సంఘ పెద్దలు ,చర్చిఫాదర్‌లు, సిస్టర్‌లు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

*కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం 9:30గంటలకు జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం తెలిపారు.వేడుకలలో టీపీసీసీ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు,పార్టీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*ఖమ్మం రూరల్ ప్రభాతవార్త, అక్టోబర్ 1 :*

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలకు నిలయంగా మహిళలు బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మకు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల నలుమూల నుండి



వచ్చిన మహిళా సర్పంచ్‌లు, అన్ని ప్రభుత్వశాఖల



ఉద్యోగులతో కలిసి ఆమె బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అశోక్‌కుమార్, ఏపివో శ్రీదేవి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక ప్రారంభోత్సవంలో దళిత సర్పంచ్‌కి అవమానం

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ పంచాయితీ శివారు గోపాలపురం గ్రామంలో రైతు వేదిక ప్రారంభోత్సవంతో స్థానిక సరనపంచ్ గడ్డికొప్పుల రాజుకి ప్రోటోకాల్ అవమానం జరిగింది. స్వయానా ఎంపి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుల సాక్షిగా వ్యవసాయ అధికారలు స్థానిక సర్పంచ్‌ని సబా వేదిక పైకి పివలవకుండా అవమానించారు. శనివారం ఉదయం నుంచి రైతు వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమానినన అట్టహాసంగా విజయవంతం చేయడానికి స్థానిక సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు



ఎంతో శ్రమించారు. గ్రామాలలో నిర్వహించే అభివృద్ధి పనులకు మొదటగా గ్రామ పంచాయితీ సర్పంచ్‌కి ఆహ్వానం ఉంటుంది.. కానీ గోపాలపురంలో సర్పంచ్ అంతా తానై రైతు వేదిక ప్రారంభోత్సవంలో మొదటి నుండి ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన సర్పంచ్‌ని సభ వేదిక పిలవక పోవటం చర్చగా మారింది. గ్రామాలలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే సభా వేదిక పైకి మొదటగా స్థానిక సర్పంచిన వేదిక పైకి పిలిచి మర్యాదిస్తారు. మండలంలో అధికారుల తీరు మాత్రం మారట్లేదు. అధికారుల తీరు మార్చుకోవాలని, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కోరుతున్నారు. ఒక దళిత సర్పంచ్ కావటంతో గడ్డికొప్పుల రాజుకి అవమానం జరిగిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అందర్నీ సభా వేదికపై పలిచి గ్రామ ప్రథమ ఫౌరుడైన సర్పంచ్‌ని పిలవకపోవడం అవమానించటమే అని గ్రామ ప్రజలు దళిత సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు.

# గిరిజన రిజర్వేషన్ పెంపు పట్ల హర్షం

## మంత్రి సత్యవతిరాథోడ్‌ను కలిసిన విఎన్ బ్రదర్స్



*కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్‌ను 10శాతం పెంచుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో జీవో జారీ చేయడం పట్ల విఎన్ బ్రదర్స్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ పెంచుతూ సత్వరమే జీవో జారీ చేయడం అభినందనీయమని ఏఐబిఎస్ఎస్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న, ఏఐబిఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కార్య దర్శి భట్టు నాగేశ్వరరావు, సీనియర్ బంజారా నాయకులు భట్టు రాంజీనాయక్ శనివారం పేర్కొన్నారు. జీవో జారీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఎ కలిసి వారు కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలంగా అన్ని బంజారా సంఘాల నేతల ఉద్యమాల కృషి ఫలితంగా గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, ఎఐబిఎస్ఎస్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్. మోహన్‌నాయక్, జీసీసీ చైర్మన్ వాలియనాయక్, రూప్‌సింగ్, ఏబీవీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపిసింగ్, ప్రొఫెసర్ రమణనాయక్, సంజీవ్‌నాయక్, కళ్యాణ్‌నాయక్, ఓయు విద్యార్థి నేతలు సురేష్, నాము, రవినాయక్, ఇతర బంజారా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు



*ముదిగొండ, అక్టోబర్ 1 , ప్రభాతవార్త :*

మండలంలోని ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకలకు మించి ఒకల్ళ పోటీతో బతుకమ్మలను ఎత్తుగా చేసుకొని కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ పాటలతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాసిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృపాకర్ సేవలు చిరస్మరణీయం

*కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ సోనాకృపాకర్ మృతి తీరని లోటని ఆయన సేవలు మరువలేనివని పీసీసీ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన సోనా కృపాకర్ ప్రథమ వర్ధంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ....రాంరెడ్డి కుటుంబంతో నమ్మిన భంటుగా ఉంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటంలో సోనా పాత్ర అమోఘమని, ఆయన మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెల్తుందని వారి కుటుంబ సభ్యులకు రామ్‌రెడ్డి కుటుంబంతో పాటు, కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, ౦ రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్‌నాయక్, భూక్యా లాలు నాయక్, బానోత్ బాలు, చల్ల మల్లయ్య, అజ్మీర్ అర్జున్, బండి నర్సింహారావుగౌడ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, కొర్ర రాములు, ధరావత్ సంతియా, ఆలోతు మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, బానోత్ రమేష్, పద్మావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.




# రైతుల సంక్షేమం, సొసైటీ అభివృద్దే ధ్యేయం



*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమం, సొసైటీ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నట్లు బోదులబండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ అనంతు కాశయ్య చెప్పారు. సొసైటీ ద్వారా అందచేస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో సంఘం ఆర్థిక లావాదేవీలు, కొత్త సభ్యులకు రుణాలు మంజూర్ గురించి సొసైటీ సిఇవో ఏ.నాగేశ్వరరావు సభ్యులకు వివరించి చెప్పారు. కాశయ్య మాట్లాడుతూ సంఘం సభ్యులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందచేసినట్లు చెప్పారు. కర్షకమిత్ర క్రింద ఎకరానికి రూ.2లక్షలు రుణాలు, సొసైటీ ద్వారా రైతులకు ట్రాక్టర్ రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. అలాగే, 2022-23 సంవత్సరానికి 85 మందికి రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు తాటికొండ నాగేశ్వరరావు, చింతలపాటి చలపతిరావు, నల్లగొండ శ్రీను, పొట్టపింజర మోహన్‌రావు, గండారపు రామారావు, కిలారు గురవయ్య, సొసైటీ సిఇవో ఏ.నాగేశ్వరరావు, సిబ్బంది బిక్షం, రైతులు పాల్గొన్నారు.

# రామారావుకు పితృవియోగం



*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

రాయగూడెం మాజీ ఎంపిటిసి ౕ సూరేపలి ్ల రామారావు పితృవియోగంకు గురైనారు. వెంకయ్య (70) శనివారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో భాదపడుతున్నారు. మృతుడు వెంకయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెలిసి ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు, ఎమ్మెస్పి డివిజన్ కన్వీనర్ వంగూరి ఆనందరావుమాదిగ, చెరువుమాధారం, అప్పలనర్సింహపురం, బుద్దారం, బోదులబండ, రాజారాంపేట, గువ్వలగూడెం, గట్టుసింగారం గ్రామాలకు చెందిన ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పి నాయకులు సూరేపలి ్ల శ్రీను, దారమళ్ళ ఆనందరావు, మెరుగు పుల్లయ్య, నక్క బాబూరావు, సూరేపలి ్ల ప్రేమ్‌కుమార్, పొట్టపింజర నాగులు, వంగూరి మహేశ్వరరావు, సూరేపలి ్ల నారాయణ తదితరులు మృతుడు వెంకయ్య మృతదేహంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాడ సంతాపాన్ని తెలిపారు.

# శ్రీరామ్ యూత్ ఆద్వర్యంలో మహాన్నదానం



*ముదిగొండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని బాణాపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీరామ్‌యూత్ వారు శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్ర మంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు శ్రీరామ్ కమిటీ వారు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**-రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**-ఆర్‌జేసీ కళాశాలలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**





**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 1:** తెలంగాణ సంస్కతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ట్రంక్‌రోడ్ ప్రాంతంలోని ఆర్జేసీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూలను సేకరించి వాటిని పూజించే సంస్కతి తెలంగాణది అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ప్రభుతవం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఒక్కొ పువ్వును పేర్చి గౌరమ్మగా చేసి మహిళలు బతుకమ్మ పండుగ సందర్భంగా అమ్మవారిని పూజిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళలు ఆనందో త్సవాల మధ్య ఆడి పాడుతారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిం చడం ద్వారానే మన తెలంగాణ సంస్కతి, సంప్రదాయాలు తెలుస్తాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్జేసీ యాజమాన్యాన్ని, విద్యార్థులను ఆయన ఈసందర్భంగా అభినందించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, సైన్స్ ఇంచార్జ్ ఉపేందర్, స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, స్థానికులు జి.కవిత, ఆర్.కవిత, వై. లక్ష్మిలతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కమనీయం రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# దేశ రాజకీయాల్లోకి సీఎం కేసీఆర్ రావాలని ప్రజల ఆకాంక్ష : రేగా

**మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్1ః**



దేశ రాజకీయాల్లోకి సీఎం కేసీఆర్ రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని దళిత బంధు, రైతు భీమా, ఉచిత కరెంటు పథకాలు దేశానికే ఆదర్శమైనవి అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితితుల్లో సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లో రావాలని ప్రజలు ఎంతగానో కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలలో అమలు అవుతున్న దళిత బంధు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్, రైతులకు ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ వంటి పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. తెలంగాణలో ఉన్న దళితులు అదృష్టవంతులని, కుల, మత వివక్షత లేకుండా దళితులకు దేశంలో ఏ ముఖ్యమంత్రులు ఇవ్వని దళిత బంధువును అమలు చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో ప్రజలను మతం మత్తులో ముంచి రాజ్యాలు ఏర్పాటు చేసుకోవడం బీజేపీ పాలనకు సాగుతుందని తప్ప ప్రజా సంక్షేమం లేదన్నారు. విదేశాల్లో ఉన్న నల్లడబ్బు తీసుకువచ్చి ప్రతి పేద కుటుంబానికి రూ.15లక్షలు ఇస్తానన్న మోడీ ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రంలో ఉన్న బడా బాబులకు రూ.10లక్షల కోట్ల రుణాలు ఇప్పించి అవి కట్టకున్న మాఫీ చేసి కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఆయన తెలిపారు.

# ఆర్ఓఎఫ్ఆర్ చట్టంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**ఖమ్మం ప్రభాతవార్త, అక్టోబర్ 1:** ఆర్ఓఎఫ్ఆర్ చట్టంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శనివారం డిపిఆర్‌సి భవన సమావేశ మందిరంలో ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఎఫ్ఆర్ఓలు, ఎమ్‌పివో, పంచాయతీ కార్యదర్శులకు ఆర్ఓఎఫ్ఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షెడ్యూల్ తెగల అటవీ హక్కుల గుర్తింపు బిల్లు 13 డిసెంబర్ 2005లో లోక్‌సభలో ప్రవేశపెట్టి, 31 డిసెంబర్ 2007 నుండి చట్టం, 1 జనవరి 2008 నుండి నియమాలు అములోకి వచ్చాయన్నారు. జీవనాధారానికి తరతరాలూ అడవిలో నివసిస్తూ అడవిపై ఆధార పడి జీవిస్తూ ఎలాంటి నమోదిత హక్కులు లేని అటవీ నివాస షెడ్యూల్ తెగల, ఇతర సాంప్రదాయ అటవీ నివాసితుల హక్కులను గుర్తించి నమోదు చేయడం ఈ చట్టం లక్ష్యమన్నారు. ప్రధానంగా అడవి, అడవి భూములపై ఆధార పడి జీవనోపాధి కొనసాగిస్తున్న అటవీ నివాసితులైన షెడ్యూల్ తెగల వారు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసితులు ఎవరైతే 13 డిసెంబర్ 2005 నాటికి ముందు కనీసం మూడు తరాలు అనగా 75 సంవత్సరాలూ నివాసించే సముదాయం, సముదాయానికి చెందిన వ్యక్తి దీనికి అర్హులని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 94 గ్రామ పంచాయతీలకు చెందిన 132 అవసాల నుండి 18295 దరఖాస్తులు 42409. 04 ఎకరాలకు సంబంధించి వచ్చాయన్నారు. సర్వే, క్షేత్ర పరిశీలనకు 48 టీములు ఏర్పాటు చేశామ న్నారు. గ్రామ పంచాయతీని ఒక యూనిట్‌గా తీసుకొని, ఆవాసాల వారిగా గ్రామసభ ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తుల విచారణ అనంతరం గ్రామసభ తీర్మానం చేసి, డివిజన్ స్థాయి కమిటీకి పంపాలన్నారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిఏ పివో గౌతమ్ పోట్రూ, అదనపు కలెక్టర్‌లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

**- పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**కొత్తగూడెం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్స వ వేడుకలు కమ్మ కల్యాణ మంటపంలో జరిగాయి. జిల్లా సంక్షేమాధికారిణి వరలక్ష్మీ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. భారత జనాభాలో యువతతో పాటు వయోవృద్దుల జనాభా కూడా పెరుగుతుందని, మన జనాభాలో నైపుణ్యంలో పెట్టింది పేరు అన్నారు. మన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆప్యాయతలు, అనురాగాలతో ఉమ్మడి కుటుంబం ఆవశ్యకత వ్యవస్థలో ఉండే లక్షణాలను అలవాటు చేసుకోవడం ద్వారా, సాంకేతిక రంగంలో ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తామని అన్నారు. డీడబ్ల్యూవో మాట్లాడుతూ... వయోవృద్దుల వారోత్స వాల్లో భాగంగా జిల్లాలో తల్లిదండ్రులు, వయోవృద్దుల పోషణ సంరక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో తల్లిదండ్రులు, వయో వృద్దుల పోషణ సంరక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, హెల్ప్‌లైన్ 14567 సేవలు, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు, సలహాలు, అంగన్‌వాడీ కేంద్రంలో తాతలు, అమ్మమ్మలు, నాయమ్మల గ్రాండ్ పేరెంట్స్ డే, ఆటల పోటీలు నిర్వహించామన్నారు. అర్హులైన వృద్దులకు 50,067 మందికి వృద్ధాప్య పింఛన్ మంజూరు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో వృ ద్దులైన వారు చేసిన సేవలకు గుర్తింపుగా జీఎం వి.ప్రసాదరావు, పోసాని వెంకటప్పయ్య, బత్తుల కృష్ణయ్య, ఎండీ యూడీ యూసుఫ్, ఏ.కన్న య్య, వెంకటేశ్వరరావు, బుచ్చయ్య, నరసింహారావు, సరోజ, జ్యోతి, సంజీవరెడ్డి వృద్దాశ్రమ నిర్వాహకులకు సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్రహ్మణ్య ం, నాగేంద్రబాబు, కే.నాగేశ్వరరావు, సురేష ్ కుమా ర్, శివరామకృష్ణ, సురేష్‌కుమార్, పాండు రంగా రావు, కేశవరావు, నరేష్, వరప్రసాద్ ఉన్నారు.

# పోడు భూముల దరఖాస్తులు తప్పులు లేకుండా విచారణ చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రూ**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** అటవీ హక్కు చట్టం యొక్క నియమ నిబంధనల ప్రకారం జిపి ద్వారా గ్రామాలలో సర్వే చేసిన పోడు భూముల దరఖాస్తులు తప్పులు లేకుండా సక్రమమైన పద్ధతిలో విచారణ చేయాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎఫ్ఆర్ఓలు, ఎంపీవోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2021లో ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా పోడు భూములకు సంబంధించిన దరఖాస్తులను సర్వే చేయుటకు గాను దిశ నిర్దేశం వారికి చేశారు. సోమవారం నుండి తప్పనిసరిగా గ్రామాలలో పూర్తిస్థాయిలో సర్వే చేసి దానికి సంబందించిన ప్రతిపాదనలు అందజే యాలని, సంబంధిత నోడల్ అధికారులకు ఆదేశించారు. సర్వేకి సంబంధించిన రికార్డు ఫారంలను ఐటిడిఏ కార్యాలయంల నుండి తీసుకోవాలని, సంబందిత ఎంపీడీవోలకు ఆదేశించారు. పోడు భూములకు సంబంధించిన సర్వే చాలా చాలా బాధ్యతగా చేయాలని, ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఉన్నది ఉన్నట్టు రికార్డులో పొందుపరచాలని, అందుకు సంబంధిత నోడల్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీఓలు ప్రత్యేక బాధ్యతగా వ్యవహరించి ఏఒక గిరిజనుడు నష్టపోకుండా చూడాలని, అందుకు ఫీల్డ్‌లో తిరిగే అధికారులు చాలా క్రమశిక్షణగా సర్వే చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డివో స్వర్ణలత, డిఆర్ఓ అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

